## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:201 | ఆదివారం ఫిబ్రవరి 15, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

### మున్సిపల్ ఫలితాలపై పార్టీ నేతలతో సిఎం రేవంత్

- గెలిపించిన సీనియర్ మంత్రులకు అభినందనలు
- భద్రాద్రి కొత్తగూడెంపై కుదిరిన అవగాహన
- మేయర్ సిపిఐకి, డిప్యూటి మేయర్ కాంగ్రెస్‌కు
- సిఎం రేవంత్‌తో పల్లా వెంకట్ రెడ్డి&ఢ భేటీలో నిర్ణయం


File Photo

తెలంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. మనపట్ల ప్రజల నమ్మకం పెరిగేలా అభివృద్ధి సాగాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశమయ్యారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేయడమే కాకుండా.. నిజామాబాద్, కొత్తగూడెం కార్పొరేషన్లలో మేయర్ పీఠాలను కైవసం చేసుకునే వ్యూహాలపై దిశానిర్దేశర చేశారు. మంచి ఫలితాలు సాధించారని మంత్రులు, సీనియర్ నేతలను అభినందించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నమ్మకాన్ని కల్పించామన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత ముందుకెళ్లాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఫలితాలను బేరీజు వేసుకుని మరింతగా పార్టీని పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. హంగ్ అసెంబ్లీలు ఉన్నచోట వాటిని దక్కించుకునేలా వ్యూహాత్మకంగా కదలాలని అన్నారు. 2లో..

## రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం


- అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం
- ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు



2లో..

## ఏపీపీఎస్సీలో అక్రమాలపై సిట్ ఏర్పాటు

అమరావతి: ఏపీపీఎస్సీలో అక్రమాల దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 27/2018 నోటిఫికేషన్ నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఈ ఏడాది ఫిబ్రవరి 11న హైకోర్టులో రిట్ అపీల్, అనుబంధ పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ క్రమంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు సీఐడీ ఐజీ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో ఏపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది.




2లో..

## బిజెపితో బిఆర్ఎస్ పొత్తులకు తెర



- తోకపార్టీలకే తోక పార్టీగా మారిన బిఆర్ఎస్
- సిపిఐకి మద్దతు ఇస్తామనడమే ఇందుకు నిదర్శనం
- మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత

మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కంచుకోట ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ బలహీన పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని అన్నారు. కమ్యూనిస్టులను తోక పార్టీగా అభివర్ణించిన బీఆర్ఎస్.. ఇప్పుడు సీపీఐకు మద్దతు ఇస్తానంటోందని వ్యాఖ్యలు చేశారు. తోక పార్టీలకే.. బీఆర్ఎస్ తోక పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. సీపీఐ అడగకుండానే.. 2లో..

## గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి దర్శనానికి మార్గం సుగమం

- శివరాత్రికి అటవీ మార్గంలో అనుమతి
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సానుకూలత
- మంత్రి ఫరూక్ విజ్ఞప్తితో వీడిన సందిగ్ధత
- భక్తుల సౌకర్యార్థం అటవీ శాఖ ఉత్తర్వులు



నంద్యాల, మార్కాపురం జిల్లాల సరిహద్దులోని నాగార్జునసాగర్, శ్రీశైలం పులుల అభయారణ్యంలో ఉన్న శ్రీ గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా భక్తులు వెళ్లేందుకు మార్గం సుగమమైంది. అశ్వత్థామ మహర్షి ప్రతిష్ఠించినట్లుగా పేరున్న ఈ స్వయంభూ శివలింగ క్షేత్రానికి ఏటా శివరాత్రికి రెండు రోజులు మాత్రమే అటవీ శాఖ అనుమతి ఇస్తుంది. ఈ ఏడాది పులుల లెక్కింపు ప్రక్రియ కారణంగా భక్తులకు అనుమతి లభించడంపై సందిగ్ధత నెలకొంది. ఈ విషయంపై భక్తులు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను కలిసి విన్నవించారు. మంత్రి ఫరూక్ స్పందిస్తూ భక్తుల మనోభావాలను ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. రెండు రోజుల పాటు భక్తులకు అనుమతి ఇవ్వాలని రాతపూర్వక విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఫిబ్రవరి 14, 15 తేదీల్లో భక్తులు క్షేత్రాన్ని దర్శించుకోవచ్చని అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ పి.వి.చలపతిరావు ఉత్తర్వులు ఇచ్చారు. తక్షణమే స్పందించిన పవన్ కళ్యాణ్ కు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు. అటవీ శాఖ నిబంధనలు పాటిస్తూ భక్తులు స్వామివారిని దర్శించుకోవాలని మంత్రి కోరారు. ఇబ్బందులు తొలగించి దర్శనానికి సహకరించిన మంత్రి ఫరూక్ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

- ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే
- అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

2లో..




## వ్యవసాయ బడ్జెట్

### రూ. 53,752.12 కోట్లు

- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- పంచసూత్రాలతో సాగుకు కొత్త ఊపిరి
- స్వర్ణాంధ్ర దిశగా అగ్రిటెక్ అడుగులు
- సాగునీటి రంగానికి భారీ కేటాయింపులు
- అనుబంధ రంగాల బలోపేతానికి ప్రాధాన్యత



రాష్ట్ర అసెంబ్లీలో 2026-27 సంవత్సరానికి గాను రూ. 53,752.12 కోట్లతో వ్యవసాయ, అనుబంధ శాఖల బడ్జెట్‌ను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. రైతును 'రాజు'గా నిలబెట్టడమే లక్ష్యంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచసూత్రాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా ఏఐ, ఐఓటీ, డ్రోన్లు, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతతో వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామన్నారు. రాష్ట్ర జీఎస్‌డీపీలో వ్యవసాయ రంగం 33.20 శాతం వాటాతో రూ. 5,39,454 కోట్లు అందించిందని, 7.83 శాతం వృద్ధి రేటు నమోదు చేసిందని వివరించారు. 2లో..




## ఏపీ ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

- పర్యాటక రంగానికి రూ. 439 కోట్ల కేటాయింపు
- లక్షకు పైగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- ఏడు యాంకర్ హబ్‌ల ఏర్పాటుకు శ్రీకారం
- గోదావరి పుష్కరాల పనులకు రూ. 60 కోట్లు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర పురోగతికి బాటలు వేసేలా ఉందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ లో మాట్లాడిన ఆయన, పర్యాటక రంగానికి రూ. 439 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏడాదిన్నర కాలంలో రూ. 20,088 కోట్ల పెట్టుబడుల ద్వారా 1,22,637 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమమైందని వివరించారు. 2లో..

# ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం



హైదరాబాద్: ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్రం అనుమతి ఇచ్చింది. మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గతంలోనే గవర్నర్ అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ-కార్ రేస్ కేసులో త్వరలో ఏసీబీ ఛార్జిషీట్ దాఖలు చేయనుంది. హైదరాబాద్‌లో 2023లో నిర్వహించిన ఫార్ములా-ఈ రేస్ కోసం విదేశీ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా సొమ్ము చెల్లించడం వల్ల ప్రభుత్వానికి రూ.54.88 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసింది. అయితే పురపాలక శాఖ మంత్రి హోదాలో కేటీఆర్ ఆదేశించడంతోనే తాము నిధులు విడుదల చేసినట్లు అప్పట్లో ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన అర్వింద్‌కుమార్ ఇదివరకే ప్రభుత్వానికి లిఖితపూర్వక వాంగ్మూలం ఇవ్వడంతోపాటు ఏసీబీ విచారణలోనూ అంగీకరించారు.

# రుయాలో కార్డియాలజీ విభాగాన్ని తెరవాలి: కేంద్ర మాజీ మంత్రి




తిరుపతి రైల్వే: రుయా ఆసుపత్రిలో కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిరసన చేపట్టింది. మూసివేసిన కార్డియాలజీ విభాగాన్ని తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా చింతామోహన్ మాట్లాడుతూ... కాంగ్రెస్ హయాంలో గుండె జబ్బుల వారి కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయగా.. వైకాపా హయాంలో మూసివేశారన్నారు. జగన్.. తన తండ్రి విగ్రహాలు పెట్టుకున్నారే తప్ప ప్రజల గుండె గురించి ఆలోచించలేదని ఎద్దేవా చేశారు. ఏప్రిల్ 1వ తేదీలోగా గుండె సంబంధిత వార్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలిపిరి బ్లాస్ట్ జరిగినప్పుడు ముందుగా చంద్రబాబు రుయాకే వచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఇక్కడ ఎలాంటి అభివృద్ధి లేదన్నారు. అలిపిరి దగ్గర నిర్మించిన బిల్డింగ్‌ను రుయాకు అప్పగించాలన్నారు.

## సమరీతిలో లేని ఇచ్చిపుచ్చుకోవడాలు!

అమెరికా, భారత్‌ల మధ్య వాణిజ్య చర్చలు ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చాయి. ఉభయ దేశాల ప్రభుత్వాలు 2026 ఫిబ్రవరి 6న ఒక సంయుక్త ప్రకటన జారీ చేశాయి. 'అది ఏమిటి?'. ఇది ఆ సంయుక్త ప్రకటనకు యోగ్యమైన ప్రశ్న. ఆ సంయుక్త ప్రకటన అంతులేని ఊహాగానాలను పురిగొల్పింది. దానిపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భారత ప్రభుత్వం వాణిజ్య ఒప్పందం వివరాలను విపులంగా వెల్లడించకపోవడం వల్ల ఆ అనుమానాలు పెరిగాయేగానీ తొలగిపోలేదు, తగ్గలేదు. ఉభయ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఎలా ఉండాలనే విషయాన్ని ప్రభావదాయకంగా నిర్ణయించిందీ, నిర్దేశించిందీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నది నిరాకరించలేని వాస్తవం. కనుక ఆ సంయుక్త ప్రకటనలోని అంశాలు అమెరికాకు ఆందోళన కలిగించకపోవచ్చు గానీ భారత్‌కు తప్పకుండా కలవరం కలిగిస్తున్నాయి. ఉభయ దేశాల మధ్య వాణిజ్య చర్చలలో పాల్గొన్న భారత్ ప్రతినిధులు గత ఏడాది తాము అమెరికాతో ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే విషయమై సంప్రదింపులు జరుపుతున్నామని పదే పదే ప్రకటించారు. సమీప భవిష్యత్తులోనే అమెరికాతో ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదరనున్నదని భారత వాణిజ్య మంత్రి స్వయంగా అనేక మార్లు చెప్పారు. 2025 సంవత్సరాంతంలోగానే ఇండో--అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తప్పక ఖరారు అవుతుందని కూడా ఆయన ప్రకటించారు. తీరా కొద్దిరోజుల క్రితం సంయుక్త ప్రకటన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కాదు. అది ఒక మధ్యంతర ఒప్పందం కూడా కాదు; అది ఒక మధ్యంతర ఒప్పందానికి ఒక చట్రం మాత్రమే. కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నాం సుమా! సంయుక్త ప్రకటన జారీ అయిన తరువాత అమెరికా --భారత్ వాణిజ్య ఒప్పందం పరస్పర ప్రయోజనకరమని ఇరు పక్షాలూ ప్రకటించాయి.

# మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఫార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

# ఏపీపీఎస్సీలో అక్రమాలపై సిట్ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

సిట్‌లో మరో సభ్యుడిగా సీఐడీ ఎస్పీ కె.చక్రవర్తిని నియమించారు. దర్యాప్తునకు సంబంధించి సోదాలు చేసేందుకు, ఆధారాల స్వాధీనానికి సిట్‌కు అన్ని అధికారాలు ఇచ్చారు. దర్యాప్తు అవసరాలకు ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా అధికారుల నియామకానికి వెసులుబాటు కల్పించారు. ఈ ఏడాది మార్చి 16లోగా సిట్ తన నివేదికను హైకోర్టుకు సమర్పించాలని సూచించారు.

## మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

ఇందులో మంత్రులు, పిసిసి చీఫ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చినా, నిజామాబాద్, కొత్తగూడెంలలో మేయర్ పదవులను దక్కించుకోవడంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. నిజామాబాద్‌లో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ఎంఐఎం పార్టీతో చర్చలు జరపాలని పీసీసీ చీఫ్‌కు సీఎం రేవంత్ సూచించారు. కొత్తగూడెంలో స్వతంత్ర అభ్యర్థులు, ఇతర చిన్న పార్టీల మద్దతు కూడగట్టి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని నిర్ణయించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై మంత్రులను, కార్యకర్తలను అభినందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులను మా ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే చేసి చూపించింది. మా సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకున్న నమ్మకమే ఈ విజయానికి పునాది' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రులందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ స్థాయిలో ఫలితాలు వచ్చాయని ఆయన కొనియాడారు. ఎన్నికల విజయం కేవలం ఆరంభం మాత్రమేనని, అసలైన అభివృద్ధి ఇప్పుడే మొదలవ్వాలని మంత్రులకు సీఎం సూచించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు, మంత్రులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను, సంక్షేమ ఫలాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్నికలనూ ఎదుర్కోవాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇదిలావుంటే సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకట్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, తాజా పరిణామాలు, కొత్తగూడెం కార్పొరేషన్ గురించి చర్చించారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ కూటమి (కాంగ్రెస్-22, సీపీఎం-1) 23 డివిజన్లలో విజయం సాధించింది. సీపీఐకి 22, బీఆర్ఎస్-8, భాజపా-1, స్వతంత్రులు 6 డివిజన్లలో గెలుపొందారు. స్వతంత్రుల్లో ఒకరు సీపీఐ నాయకుడు

కావటంతో ఆ పార్టీ బలం కూడా 23కు చేరింది. మిగిలిన ఐదుగురు స్వతంత్రుల్లో ముగ్గురు, బీఆర్ఎస్ నుంచి గెలిచిన వారిలో ముగ్గురు హస్తం గూటికి చేరటంతో కాంగ్రెస్ కూటమి బలం 29కు పెరిగింది. అయితే భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్‌పై ఉత్కంఠ వీడింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకట్ రెడ్డి సమావేశం కావడంతో ఉత్కంఠకు తెరపడింది. కొత్తగూడెం కార్పొరేషన్ అంశంపై చర్చించిన నేతలిద్దరూ ఓ అంగీకారానికి వచ్చారు. మేయర్ పోస్ట్ సీపీఐకి, డిప్యూటీ మేయర్ పోస్ట్ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. దీంతో కొత్తగూడెం కార్పొరేషన్ అంశం ఓ కొలిక్కి వచ్చింది. కాగా, ఈ కార్పొరేషన్‌లోని 60 డివిజన్లకు ఈనెల 11న ఎన్నికలు జరగ్గా.. 13న ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ 22, సీపీఐ 22, బీఆర్ఎస్ 8, సీపీఎం 1, బీజేపీ 1, స్వతంత్రులు 6 స్థానాల్లో జయకేతనం ఎగురవేశారు. మరోవైపు కొత్తగూడెం కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ 8 డివిజన్లను సొంతం చేసుకుంది. అయితే, వారంతా కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరిగింది. దీనిపై ఆ 8మంది కార్పొరేటర్లు స్పందించారు. మేయర్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం చెప్పిందే తమకు శిరోధార్యమంటూ తేల్చి చెప్పారు. పార్టీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామని ప్రకటించారు. ఈ మేరకు బీఆర్ఎస్ కార్పొరేటర్లు అమ్ముడు పోయారంటూ చేసే ప్రచారం అవాస్తమంటూ వీడియో విడుదల చేశారు.


# బిజెపితో బిఆర్ఎస్ పొత్తులకు తెర

మొదటి పేజీ తరువాయి



కొత్తగూడెంలో సీపీఐకు కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇవ్వటం దిగజారుడే అని చెప్పుకొచ్చారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు ఎన్ని మాటలు అన్నారో కేటీఆర్‌కు గుర్తు లేదా అని కవిత ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని ఆరోపణలను కేటీఆర్ ఒప్పుకున్నట్లేనా అని కవిత నిలదీశారు. కార్మికుల కోసం సీపీఐకు మద్దతు అంటోన్న కేటీఆర్ నయ వంచన చేసుకుంటున్నారని అన్నారు. అవసరం వచ్చినప్పుడు.. బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తొస్తారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని మున్సిపల్ ఫలితాలు చెప్తున్నాయన్నారు. మున్సిపాలిటీలను తీర్చిదిద్దానని చెప్పుకుంటోన్న కేటీఆర్.. ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. ఈ స్థానాలు రావడమే ఎక్కువ అన్నట్లు కేటీఆర్ మాట్లాడటం సిగ్గు చేటని విమర్శించారు. 'నేనే రాజు నేనే మంత్రి.. సీఎం పదవి ఆరు నెలలు బోనస్' అంటోన్న రేవంత్.. రైతుల బోనస్ గురించి మాట్లాడాలని కవిత డిమాండ్ చేశారు. జాగృతిపై కామెంట్స్ చేస్తోన్న వారికి చెప్తున్న.. ఇది జస్ట్ ట్రైలర్.. పిక్చర్ బాకీ హై' అని అన్నారు కవిత. కరీంనగర్ కార్పొరేషన్ కోసం బీజేపీ అష్టకష్టాలు పడుతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో తప్ప బీజేపీ ఎక్కడా లేదన్నారు. సింగరేణి ఎన్నికల్లో కూడా ఏఐఎఫ్‌బీతో కలిసి జాగృతి పోటీ చేస్తుందని ప్రకటించారు. 40కి పైగా స్థానాల్లో జాగృతి, ఏఐఎఫ్‌బీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు కవిత. వడ్డేపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రలోభాలకు గురిచేస్తోందని ఆరోపించారు. ఎవరికి మద్దతివ్వాలో స్థానిక జాగృతి నేతలు డిసైడ్ చేసుకుంటారని తెలిపారు. చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వ సొమ్ముతో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహించారని కవిత ఆరోపించారు. గతంలో 90 శాతం గెలిచిన బీఆర్ఎస్.. 17 సీట్లకు పడిపోవటం దారుణమన్నారు. ఉత్తర తెలంగాణలో బీజేపీకి మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ ముందే డిసైడ్ అయిందని కవిత వ్యాఖ్యలు చేశారు.

# రాష్ట్ర ప్రగతికి ప్రతిబింబం 2026-27 బడ్జెట్



గత ప్రభుత్వం వదిలిన రూ.10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని అధిగమిస్తూ, అభివృద్ధి, సంక్షేమం, రైతు భరోసాకు ప్రాధాన్యతనిచ్చిన బడ్జెట్‌ను మంత్రి కొలుసు పార్థసారథి స్వాగతించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సారథ్యంలో ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గతంలో 4.41 శాతంగా ఉన్న రెవెన్యూ లోటును 1.11 శాతానికి తగ్గించామని, ద్రవ్యలోటును 3.84 శాతానికి నియంత్రించామని పేర్కొన్నారు. రోడ్లు, సాగునీటి ప్రాజెక్టుల కోసం మూలధన వ్యయం రూ.48,697 కోట్లు ప్రతిపాదించినట్లు వివరించారు.

నీటిపారుదల రంగానికి రూ.18,229 కోట్లు కేటాయించి చింతలపూడి వంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. రాయలసీమలో నల్లమల్ల సాగర్, రూ.30,000 కోట్లతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమని కొనియాడారు. సంక్షేమ పథకాలకు రూ.91,529 కోట్లు కేటాయించామని, 67.27 లక్షల మందికి తల్లికి వందనం అందిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ రూ.4,000కు పెంచి, పాత బకాయిలతో సహా చెల్లించామన్నారు. ధరల స్థిరీకరణ, జల జీవన్ మిషన్ నిధులను రైతుల కోసం పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నట్లు చెప్పారు. అమరావతి నిర్మాణానికి రూ.57,868 కోట్ల పనులకు అనుమతులిచ్చామని, గృహనిర్మాణానికి రూ.6,250 కోట్లు కేటాయించి పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నామని తెలిపారు.

# ఏపీ ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి



పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం విప్లవాత్మక నిర్ణయమన్నారు.
విశాఖపట్నం, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలో 7 యాంకర్ హబ్‌లు, 25 థీమాటిక్ సర్క్యూట్‌లను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఏపీని బ్రాండ్ గా మార్చేందుకు విశాఖ ఉత్సవ్, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్ వంటి 60 ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. 2027 గోదావరి పుష్కరాల ముందస్తు పనులకు రూ. 60 కోట్లు కేటాయించామని, కేంద్ర సహకారం కూడా కోరుతామని చెప్పారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న 6,036 కిలోమీటర్ల రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

# వ్యవసాయ బడ్జెట్

మొదటి పేజీ తరువాయి

వ్యవసాయ శాఖకు రూ. 12,152.32 కోట్లు కేటాయించారు. 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం కింద రైతులకు ఏటా రూ. 20 వేలు అందించేందుకు రూ. 6,600 కోట్లు ప్రతిపాదించారు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ. 139.65 కోట్లు, విత్తన రాయితీకి రూ. 240 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి రూ. 208.05 కోట్లు కేటాయించారు. ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం కింద 22.5 లక్షల పంపుసెట్లకు సబ్సిడీ కోసం రూ. 13,722 కోట్లు ప్రతిపాదించారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణకు రూ. 14,276.89 కోట్లు కేటాయించి, పోలవరం, వెలిగొండ వంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.
ఉద్యాన శాఖకు రూ. 1,123.86 కోట్లు ప్రతిపాదించగా, రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టును సిద్ధం చేసినట్లు తెలిపారు. పశు సంవర్ధక శాఖకు రూ. 1121.26 కోట్లు, మత్స్య శాఖకు రూ. 523.52 కోట్లు కేటాయించారు. ఆక్వా రైతులకు రూ. 1,145 కోట్ల విద్యుత్ సబ్సిడీ అందించనున్నారు. పశువుల గుర్తింపు కోసం 'గో-ఆధార్' పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. మార్కెటింగ్ శాఖ ద్వారా ధరల స్థిరీకరణ నిధికి రూ. 500 కోట్లు కేటాయించారు. ఎన్టీఆర్ జలసిరి కింద ఉచిత బోర్లు, మోటార్ల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ బడ్జెట్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరిగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం

పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా- బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- త్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అభ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

# ఎల్కతుర్తి మండలం అల్టిట్యూడ్ హైస్కూల్లో పుల్వామా అమర వీరులకు ఘన నివాళి

●సైనికుల త్యాగాలను మరవకూడదు పుష్కరి కార్తీక్ రావు





ఎల్కతుర్తి, ఫిబ్రవరి 14(జనసముద్రం)
ఎల్కతుర్తి మండలంలోని అల్టిట్యూడ్ హైస్కూల్‌లో పుల్వామా దాడిలో లో అమరులైన జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా అమర వీరుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనంపాటించారు. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఈ ఉగ్రదాడి గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల త్యాగస్ఫూర్తిని ప్రతి భారతీయుడు ఎప్పటికీ మరవకూడదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుష్కరి కార్తీక్ రావు మాట్లాడుతూ, "దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర జవాన్లు మనందరికీ ఆదర్శప్రాయులు. వారి త్యాగం వలననే మనం ప్రశాంతంగా జీవిస్తున్నాం. విద్యార్థులు చిన్నప్పటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం అలవరచుకోవాలి. అమర వీరుల స్ఫూర్తిని జీవితాంతం గుర్తుంచుకోవాలి" అని తెలిపారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడుతూ అమర వీరుల సేవలను స్మరించుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తాయని పాఠశాల యాజమాన్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయులు కర్రే తిరుపతి, సరితా, లావణ్య, ఆశా బేగం, కృష్ణా, రమేష్, సరిత, శ్రావణి, శ్వేత, స్వప్న, కవిత, మమత, అనుష, గీత, కావ్య, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం శివగంగ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

●ధ్వజా రోహణం చేసిన ఆలయ వేదపండితులు





జనసముద్రం న్యూస్,
మహేశ్వరం ప్రతినిధి:
రంగారెడ్డి జిల్లాలో చారిత్రకంగా మహా ప్రసిద్ధిగాంచిన మహేశ్వరం శ్రీ శివగంగ రాజరాజేశ్వరస్వామి మహా శివ రాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గణపతి పూజతో వైధిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన వేదపండితులు పుణ్యాహ వచనం, ధ్వజా రోపణ పూజలతో ద్వారా సర్వ దేవతలను ఆహ్వానిస్తూ ఐదు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, గ్రామ సర్పంచ్ మునగాపాటి నవీన్ ప్రధాన పూజారులు అలంపల్లి వీరేశం , శ్యాం సుందర్ శర్మ ,పంతులు,పురప్రముఖులు,గ్రామ పెద్దలు,మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు,మాజీ సర్పంచులు, డైరెక్టర్లు కూన యాదయ్య,కాకి ఈశ్వర్, స్వర్ణగంటి ఆనందం,బొబ్బిలి పూర్ణ చంద్రారెడ్డి,కాకి కుమార్ సూర్యనారాయణ రెడ్డి,శ్రవణ్,సుధీర్ గౌడ్, పోతర్ల సుదర్శన్ యాదవ్,అల్లే బిక్షపతి,ఏకలవ్య,దోమ శ్రీనివాస్ రెడ్డి,వీరి బాబు, ఈ వో మురళీకృష్ణ, టీ నాగేశ్వర్ రావు, ఎం రమేష్, పోతర్ల తిరుపతయ్య,కర్రోళ్ల రాములు, ఎస్ సంజీవ,రాజ్ కుమార్ రావు,విజయ్,కృష్ణ తో పాటు తదితరులు పాల్గొని మొదటి రోజు పూజలు ప్రారంభింప చేశారు. సాయంత్రం అగ్ని ప్రతిష్ఠ వైదపూజ వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాజరాజేశ్వర స్వామి,హరిహరేశ్వర స్వామి,మల్లీశ్వరి స్వామి,అవిముక్తేశ్వర,అమదేశ్వర,ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి దేవి,అమ్మవారి,కుంకుమార్చన,సహస్రనామార్చన బిల్వార్చన, మంత్ర పుష్పం వితరణ రాత్రికి ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.మహాశివరాత్రి ఉపవాస దీక్షల అనంతరం భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆలయ కమిటీ విలాసాలు,వివిధ శాఖల అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.ధ్వజారోహన అభిషేకం కార్యక్రమం

# తెలంగాణ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి.

●గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం & బ్రాహ్మణ పురోహిత సంఘం విజ్ఞప్తి.



జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 14
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా
బ్రాహ్మణ సమాజంలో అత్యధికులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న బ్రాహ్మణ సోదరులు అనేక రంగాలలో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ కుటుంబ పోషణ చేసుకోలేక పలు ఇబ్బందులకు గురవుతున్నారు. సొంత గృహాలు లేని అనేకమంది బ్రాహ్మణులు ఇంటి అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వ0 ముందుకు వచ్చి బ్రాహ్మణులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. అతి తక్కువ సంపాదనతో కుటుంబ పోషణ చేసుకుంటున్న పురోహితులు, అర్చకులు, ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, వంట బ్రాహ్మణులు, మొదలగు ఆర్థికంగా వెనుకబడిన వారికి పెన్షన్లు కూడా మంజూరు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని బ్రాహ్మణ సంఘాల వారు కోరుతున్నారు.
ముఖ్యంగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఈ కార్పొరేషన్ కు ప్రతి ఏటా బడ్జెట్లో500 కోట్ల రూపాయలు కేటాయించి ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణ సమాజ అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేయాలని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుడ బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులైన రామావఝుల. రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.
రాజకీయ పార్టీలలో ఉన్న బ్రాహ్మణ ప్రజాప్రతినిధులు, బ్రాహ్మణ నేతలు ఇందుకు కృషి చేయాలని బ్రాహ్మణ సంఘాలు కోరుతున్నాయి.
సర్వేజనా సుఖినోభవంతు

# పెద్దవీడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం: మహేందర్ రెడ్డి హాస్పిటల్ సేవా కార్యక్రమం





పెద్దవీడు, జనసముద్రం న్యూస్
ఫిబ్రవరి 13:
రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం
పెద్దవీడు గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మహేందర్ రెడ్డి హాస్పిటల్ యాజమాన్యం మరియు వైద్య బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ హెల్త్ క్యాంప్‌కు గ్రామస్థుల నుండి విశేష స్పందన లభించింది.వైద్య పరీక్షలు శిబిరానికి విచ్చేసిన వృద్ధులు, మహిళలు మరియు గ్రామస్థులకు నిపుణులైన వైద్యులు జనరల్ చెకప్ చేశారు.ఉచిత సేవలు రోగులకు అవసరమైన ప్రాథమిక చికిత్సతో పాటు, ఆరోగ్య సూచనలు మరియు సలహాలను డాక్టర్లు అందించారు.ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి హాస్పిటల్ వైద్య బృందం, పారామెడికల్ సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్. మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.
గ్రామాల్లోని పేద ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తమ గ్రామంలోనే ఇలాంటి వైద్య సదుపాయం కల్పించినందుకు పెద్దవీడు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# నిఘా నీడలో మహాజాతర -- 175 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ



జనసముద్రం రాజన్న సిరిసిల్ల
జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14
వేములవాడ
మహాశివరాత్రి జాతర సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ప్రాంగణంతో పాటు పట్టణ కేంద్రంలోని కీలక ప్రాంతాల్లో మొత్తం 175 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి జాతర ప్రాంగణం ట్రాఫిక్ రద్దీ, క్యూలైన్లు పార్కింగ్ ప్రదేశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తిన వెంటనే కమాండ్ కంట్రోల్ నుండి వైర్లెస్ సెట్ ద్వారా సంబంధిత సిబ్బందికి సమాచారాన్ని చేరవేస్తున్నారు భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారి దర్శనం చేసుకునేలా, అలాగే అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు.

# శ్రీ పశుపతినాథ్ దేవస్థానం దశమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభం





●ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ శ్వేతా శ్రీనివాస్
●ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి


ఎల్కతుర్తి, ఫిబ్రవరి 14 (జనసముద్రం)
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో దశమ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ స్వామివారి కృపతో ఉత్సవాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయని తెలిపారు.ఉదయం నుంచే స్వామివారికిపంచామృతాభిషేకం సహిత రుద్రాభిషేకాలు, రుద్ర హోమం కార్యక్రమంలో విజయ భావనారుషి, సుశీల రత్నాకర్ రావు దంపతులు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేసి భక్తులకు అన్నప్రసాదం, అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ శ్వేతా శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి,కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ అంబల అనిల్ కుమార్,గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.
వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తుల హర్షధ్వానాల మధ్య ముగిశాయి.

# ఎల్కతుర్తి మండలం బావుపేటలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



ఎల్కతుర్తి ఫిబ్రవరి 14
(జనసముద్రం)
ఎల్కతుర్తి మండలం బావుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా విజయ సంబరాలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 80 మున్సిపాలిటీలలో మరియు నాలుగు కార్పొరేషన్లలో విజయం సాధించిన నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు.గ్రామంలో కార్యకర్తలు ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకొని, బాణాసంచా పేల్చుతూ ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ జెండాలను ఎగురవేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకం ఉంచి విజయం కట్టబెట్టారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాట్ల రాముడు, ఉప సర్పంచ్ మేకల బాబు తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజల ఆశలు నెరవేర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.
కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని విజయోత్సాహాన్ని పంచుకున్నారు.

# మార్చి 28న గాయత్రి నగర్ సంఘ ఎన్నికలు


GAYATRI NAGAR WELFARE ASSOCIATION
PRESS RELEASE
Date: 13th Feb'26
(KANTEAKAR MAHESH)
PRESIDENT

మల్కాజిగిరి14 ఫిబ్రవరి
(జన సముద్రం న్యూస్):
మల్కాజ్‌గిరి నియోజకవర్గం, మౌలాలి డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ సంక్షేమ సంఘం కొత్త కమిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కమిటీ ప్రెస్ రీలీజ్ విడుదల చేసింది. సంఘం అధ్యక్షుడు కాంటేకర్ మహేష్ తెలిపారు.సంఘం నిర్వహణ కమిటీ ఎన్నికల నిమిత్తం ఫిబ్రవరి 12, 2026న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయబడిందని తెలిపారు. ఫిబ్రవరి 19, 2026 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ తదితర ప్రక్రియలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.
మార్చి 28వ తేదీన ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నట్లు తెలిపారు.కుల, మత, ప్రాంతీయతకు అతీతంగా సభ్యులందరూ ఎన్నికల్లో పాల్గొని సంఘ అభివృద్ధికి సహకరించాలని అధ్యక్షుడు కాంటేకర్ మహేష్ కోరారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే నా లక్ష్యం

●వరిగుంతం గ్రామ సర్పంచ్ పుట్లగళ్ల మోహన్



మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం
ఫిబ్రవరి 14, (జన సముద్రం న్యూస్) :-
కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలోనూతనంగా ఎన్నికైన సర్పంచ్ పుట్లగళ్ల మోహన్ శనివారం మొట్టమొదటి గ్రామసభ నిర్వహించారు.
సర్పంచ్ మాట్లాడుతూ తాగునీటి సమస్య పారిశుద్ధ్య కార్మికులతో మురికి కాలువలు తీయించడం విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు తదితర అంశాలపై సర్పంచ్ పుట్లగళ్ల మోహన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# నిజాయితీకి పట్టాభిషేకం.. ప్రజా సేవకు గుర్తింపుగా మాజీ ఎమ్మెల్యే శ్రీ గుమ్మడి నరసయ్యకు గౌరవడాక్టరేట్ తో సత్కారం అభినందనీయం.



జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి14బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.
నిస్వార్థ ప్రజా ప్రతినిధి.. ప్రజా పోరాటాల యోధుడు! బడుగు బలహీన వర్గాల ప్రజల ప్రియతమ నేత, నిరాడంబరతకు నిలువుటద్దం!నేటికీ ప్రజా సేవే ఊపిరిగా, ప్రజలే ప్రాణంగా, అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, నిజమైన ప్రజానేత గౌరవనీయులు శ్రీ గుమ్మడి నరసయ్య గారు చెన్నైలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారి నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భం మనందరికీ గర్వకారణం."పదవులు రావచ్చు.. పోవచ్చు.. కానీ ప్రజల గుండెల్లో సంపాదించుకున్న స్థానం శాశ్వతం."ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచినా, సామాన్య రైతులా, సామాన్య ప్రయాణికుడిలా బ్రతుకుతున్న మీ జీవనశైలి నేటి తరానికి ఒక గొప్ప పాఠం. మీకు ఈ గౌరవ డాక్టరేట్ రావడం, ఆ పురస్కారానికే ఒక గౌరవం! ప్రియతమ నాయకునికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు!

# ముత్యాలమ్మ తల్లికి బోనంతో మొక్కులు చెల్లించుకున్న 5వ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతియరగాని సుష్మ మురళి

●యరగాని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో 5వ వార్డులో హుజూర్నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జెండాలతో మోటార్ సైకిల్ ల భారీ ర్యాలీ.

●యరగాని నాగన్న గౌడ్ దంపతులను 5 వార్డు కౌన్సిలర్ దంపతులను ఘనంగా సన్మానించిన వార్డు కమిటీ సభ్యులు.

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 15 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవి

తేదీ 14-02-26 శనివారం నాడు ఐదవ వార్డు ప్రజలు ఆశీర్వదించి అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషంతో హుజూర్ నగర్ పట్టణంలోని ముత్యాలమ్మ తల్లి కి బోనంతో ప్రత్యేక పూజలు చేసి



5వ వార్డు కౌన్సిలర్ యరగాని సుష్మ దంపతులు మొక్కులు చెల్లించుకున్నారు. 5 వ వార్డు బూత్ కమిటీ సభ్యులు ముత్యాలమ్మ తల్లికి కొబ్బరికాయలు కొట్టి ప్రార్థించి యరగాని నాగన్న గౌడ్ దంపతులను 5వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన యరగాని సుష్మ మురళి దంపతులను శాలువాలు కప్పి పూలమాలలు వేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.
ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండాలు చేత బూని ముత్యాలమ్మ గుడి దగ్గర నుంచి మోటర్ సైకిళ్లపై భారీ ర్యాలీ సుందరయ్య నగర్ సాయిబాబా థియేటర్ రోడ్డు మంత్రిగారి నివాసం ఇందిరా చౌక్ మెయిన్ రోడ్ గ్రంథాలయం బజార్ గుండా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు కొనసాగింది. ప్రధాన సెంటర్లలో



బాణాసంచా కాల్చారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీ కార్పొరేషన్ల ఎన్నికలలో సూర్యాపేట జిల్లాలో హుజూర్నగర్ నియోజకవర్గంలో మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అధిక శాతం విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మహమ్మద్ మన్సూర్ అలీ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు యరగాని శ్రీనివాస్ బూత్ కమిటీ సభ్యులు తోట యల్లయ్య శీలం సైదులు సోము శ్రీనివాస్ రెడ్డి యరగని సత్యం యరగాని సురేష్ పిట్టల రవి మద్దం పవన్ శీలం నవీన్ ములకలపల్లి టోని మామిడి వీరబాబు శీలంరాంబాబు తురక విక్రం జి సాయి షేక్ మంజూర్ అహ్మద్ 5 వ వార్డు మహిళలు పాల్గొన్నారు.

# ఎడుపాయల జాతరకు భారీ పోలీసు బందోబస్తు...

-ఎడుపాయల జాతరలో సీసీటీవీ నిఘా, కంట్రోల్ రూమ్ ఏర్పాటు...
క్యూలైన్లు, పార్కింగ్ నిబంధనలు పాటించాలి.
-రాత్రంతా ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పోలీసుల నిఘా...
-భక్తులు పోలీసుల సూచనలు పాటించాలి..
-మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్...

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి 14( జనసముద్రం న్యూస్):-

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు జరుగనున్న ఏడుపాయల వనదుర్గ మాత జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



ఐపీఎస్ తెలిపారు.జాతర ప్రాంగణం మొత్తం సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉంచడంతో పాటు, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకుని వెళ్లేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.భక్తులు అనుమానాస్పద వస్తువులను తాకవద్దని, పోలీసుల సూచించిన ప్రాంతాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. క్యూ లైన్లు తప్పనిసరిగా పాటించాలని, బారికేడ్లు దాటి ముందుకు రావద్దని, చిన్న పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, గొడవలు లేదా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల



భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ షీ టీమ్స్, మహిళా పోలీసు సిబ్బంది, మఫ్టీ పోలీసులను మోహరించినట్లు తెలిపారు.రాత్రి వేళల్లో ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పార్టీలు, క్యూఆర్టీ టీమ్స్ ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని చెప్పారు. ఈ బందోబస్తులో ఒక అదనపు ఎస్పీ, 4 డీఎస్పీలు, 19 సీఐలు, 66 ఎస్ఐలు, 150 ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు, 220 కానిస్టేబుళ్లు, 120 మహిళా పోలీసులు, 266 హోంగార్డులు సహా సుమారు 900 మంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించి మహాశివరాత్రి జాతరను శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సీఐ లు, ఎసై లు సిబ్బంది ఉన్నారు

# మైనార్టీకి వైస్ చైర్మన్ పదవి

● బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు

కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మెట్ పల్లి: ఫిబ్రవరి 14

మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు తమతో సహకరించిన మైనార్టీ అభ్యర్థికి వైస్ చైర్మన్ పదవిని ఇస్తామని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు స్పష్టం చేశారు. గత రెండు రోజుల క్రితం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అభ్యర్థులు మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్న సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అభ్యర్థుల గెలుపుతో మెట్ పల్లికి పూర్వ వైభవం వచ్చిందన్నారు. మెట్ పల్లి పట్టణంలో మైనారిటీలకు వైస్ చైర్మన్ ఇస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఇతర ఏ




పార్టీ కూడా మైనారిటీలకు వైస్ చర్మన్ పదవి ఇస్తామని చెప్పలేదని అన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన మైనారిటీ కౌన్సిలర్లు టచ్ లో ఉన్నారని తెలిపారు. ధర్మపురి అరవింద్ నేతృత్వంలో మైనార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు వైస్ చైర్మన్ ఇస్తామని మాకు ఆదేశాలు ఇచ్చారన్నారు. మెట్ పల్లి పట్టణంలో 26 వార్డులకు 14 వార్డులు గెలుస్తాం అనుకున్నామని, కానీ పది స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. బీజేపీ గతంలో మెట్ పల్లికి కంచుకోటగా ఉందని, ఇక్కడి నుండి సీనియర్ నాయకులు చెన్నమనేని విద్యాసాగర్ 4 సార్లు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ వాదం ఉన్నప్పుడు రెండు దఫాలు కోరుట్ల నియోజకవర్గ వర్గ ప్రజలు బీఆర్ఎస్ కు మొగ్గు చూపారని, ఇప్పుడు మళ్లీ బీజేపీకి ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో మెట్ పల్లిని స్మార్ట్ సిటీగా మార్చుకోవడానికి అవసరమైన ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. తెలంగాణలో మార్పు మెట్ పల్లి నుంచే మొదలయిందని, త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ హవా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మెట్ పల్లి ఎన్నికల ఇంచార్జ్ అమ్దాపూర్ రాజేష్, పోలీస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 14, 2026:

క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు అలవాడతాయని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో కొనసాగుతున్న సి. ఎం. కప్ 2025 పోటీలకు మంచిర్యాల జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి అధికారులు, క్రీడాకారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సి. ఎం, కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని, క్రీడలతో ప్రశాంతత అలవాటు అవుతుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలతో టీం వర్క్ ప్రాధాన్యత తెలుస్తుందని, కలిసి పని చేయడంతో



ఏదైనా సాధించవచ్చు తెలిపారు. క్రీడలలో గెలుపు, ఓటములు సామాన్యమని, క్రీడా స్ఫూర్తితో ఆటలలో పాల్గొనాలని తెలిపారు. ఒకసారి ప్రయత్నించి రాలేదు అని నిరుత్సాహపడకుండా సాధించే వరకు ఫలితం ఆశించకుండా ప్రయత్నిస్తూనే ఉండాలని తెలిపారు. సి.ఎం. పోటీలలో భాగంగా గ్రామీణ, మండల, నియోజకవర్గస్థాయి స్థాయి పోటీలను పూర్తి చేసుకుని జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల



నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు హాజరయ్యారని, అథ్లెటిక్స్, బాస్కెట్బాల్, జిమ్నాస్టిక్స్, రూలర్ స్కేటింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, సైక్లింగ్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో సిబ్బంది సహకారం తక్కువగా ఉన్నప్పటికీ జిల్లాలో క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఒలంపిక్స్ లో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా సాధించవచ్చు అని, క్రీడాకారులు ఏకాగ్రతతో శిక్షణ పొంది క్రీడలలో రాణించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ క్రీడ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో శివాలయంలో మహాశివరాత్రి పండుగ ఏర్పాట్లు





●భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అర్చకుల విజ్ఞప్తి

ఎల్కతుర్తి పిబ్రవరి 14 (జనసముద్రం)

ఎల్కతుర్తి మహాశివరాత్రినీ పురస్కరించుకుని ఎల్కతుర్తి శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రవి మాట్లాడుతూ పర్వదినాన భక్తులకు శాస్త్రోక్తంగా అన్ని సేవలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆదివారం ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక అర్చనలు,రుద్రాభిషేకాలునిర్వహించబడతాయి. మధ్యరాత్రి లింగోత్పత్తి సమయాన మహాపూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపి, భక్తులకు ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు.సోమవారం ఉదయం మహాభిషేకం, అలంకరణ, మహా మంగళహారతి కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయని తెలిపారు. ఈ పర్వదినాన ఉపవాసం, జాగరణ, శివనామస్మరణ చేయడం ద్వారా అపారమైన పుణ్యఫలాలు లభిస్తాయని అర్చకులు నందనం రవి పేర్కొన్నారు. స్వామివారి దర్శనం చేసుకుంటే పాపక్షయం,ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని వివరించారు.భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, క్యూలైన్లు, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ అర్చకులు కోరారు.

# ఓటర్ల ఆగ్రహ జ్వాలలతో కదిలిన కుర్చీ పీఠాలు

●అహంకారమే వారి ఓటమికి దారితీసిందా..?

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 14 ఫిబ్రవరి



తక్కళ పల్లి రాజేశ్వర్ రావు
మాజీ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్



మాజీ జిల్లా పరిషత్ చైర్మన్
కనుమల్ల విజయ

హుజురాబాద్ నియోజకవర్గం లో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల లో ఓటర్లు తీవ్ర ఆగ్రహ జ్వాలలతో తుది తీర్పు వెలివర్చారు. భారత రాజ్యాంగం అందించిన "ఓటు" అనే వజ్రాయుధంతో హేమాహేమీలను వారి పీఠాలను పక్కన పెట్టించడం జమ్మికుంట, హుజురాబాద్ మండలాలలో చర్చినీయాంశంగా మారింది. వివిధ రాజకీయ పార్టీలను మారుస్తూ.. రాజకీయ కుర్చీల కోసం సకల ప్రయత్నాలు చేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కరీంనగర్ కనుమల్ల విజయ, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు తదితరులు మున్సిపల్ ఎన్నికలలో ఓటమిని చవిచూశారు. ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగ పరుచుకొని జమ్మికుంటలో మార్పులు కోరుకున్నారు. వీరితో పాటుగా మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, దేశిని కోటి, పొనగంటి మల్లయ్య తదితరులు కూడా ఓటర్ల అగ్రహంతో ఓటమిపాలు కావడం విశేషం. రాజకీయ ఉనికి కోసం దాదాపు 3 రాజకీయ పార్టీలను మారుస్తూ.. తనదైన శైలిలో పదవిలో కొనసాగడం తో వారి అహంకారానికి ఓటర్లు చెక్కుపెట్టారు.

# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి





ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో రేపు ఉదయం 9 గంటలకు హుజూర్ నగర్ లో ఉన్న వర్తక సంఘం భవన్ నందు గిరిజన లంబాడి బంజారా ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా కామాచికుంట తండా గ్రామ సర్పంచ్ ధరావత్ గోవిందు నాయక్, గారికి ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది. జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 15 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అల్వాల రవిఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి బానోతు వెంకట్ రామ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మాలోతు నాగు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు బీటెక్ సైదా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జనసముద్రంగా మారిన జమ్మికుంట చౌరస్తా



●మహాశివరాత్రి వేల ఉపవాస దీక్ష కు వేళాయె..

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 14 ఫిబ్రవరి

జమ్మికుంట పట్టణంలో సాయంత్రం వేళ జన సముద్రంగా మారడంతో ట్రాఫిక్ కు చాలా ఇబ్బందికరంగా మారింది. మొన్నటి వరకు మున్సిపల్ ఎన్నికల్లో ఉన్న ఓటర్లు, ప్రజలు నేడు మహా శివరాత్రి పండుగ వైపు దృష్టి మళ్లించారు.ఉపవాస దీక్ష నిమిత్తమై నిత్యావసర సరుకుల కోసం వచ్చిన జనంతో షాపులు కిటకిటలాడాయి. మహాశివరాత్రి సందర్భంగా మహిళలు ఉపవాసం చేసే ఆనవాయితీ ఉన్న విషయం విధితమే. పూలు, పండ్లు, కందగడ్డ తదితర సరుకుల కొనుగోలు నిమిత్తమై షాపుల ముందు జనం బార్లు తీరారు. శివరాత్రి వేళ ఉపవాస దీక్ష చేపడితే అన్ని మంచే జరుగుతాయనే భరోసాతో మహిళలు పూజలో నిమగ్నం అయ్యే దిశగా అడుగులు వేయడానికి సిద్ధముగా ఉన్నారు. ఉపవాస దీక్ష అనంతరం గంగ స్నానం నిమిత్తమై కుటుంబ సమేతంగా జమ్మికుంట నుండి ఓదెల, మంచిర్యాల, బెల్లంపల్లి తదితర పట్టణాలకు వెళ్లే సాంప్రదాయాలు ఉన్నాయి.



# మొయినాబాద్ రాజకీయాల్లో హైడ్రామా: తాజా పరిణామాలు

**మొయినాబాద్ మున్సిపల్ జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13 , చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ**

క్యాంప్ రాజకీయాల కలకలం చైర్మన్ పీఠం దక్కించుకోవడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ ఏ పార్టీకి లేకపోవడంతో, గెలిచిన కౌన్సిలర్లను కాపాడుకోవడానికి బీఆర్ఎస్ ఇప్పటికే 'క్యాంప్' రాజకీయాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. అల్లం శ్రీనివాస్ రెడ్డి ఆరోపిస్తున్నట్లుగా, కాంగ్రెస్ నాయకుల ప్రలోభాలకు గురికాకుండా తమ కౌన్సిలర్లను సురక్షిత ప్రాంతాలకు తరలించే యోచనలో బీఆర్ఎస్ నాయకత్వం ఉన్నట్లు సమాచారం. మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో ఎమ్మెల్యేలు, ఎంపీల ఎక్స్-అఫీషియో ఓట్లు కీలకం కానున్నాయి. ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య బీఆర్ఎస్‌లో ఉన్నప్పటికీ, ఆయన



మద్దతు ఎవరికి ఉంటుందనేది ఇప్పుడు పెద్ద సస్పెన్స్‌గా మారింది. ఒకవేళ కాలే యాదయ్య కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓటు వేస్తే, చైర్మన్ ఎన్నిక సమీకరణాలు పూర్తిగా మారిపోయే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో గెలిచిన స్వతంత్ర అభ్యర్థులు ఇప్పుడు 'కింగ్ మేకర్స్'గా మారారు. కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా వీరిని తమ వైపు తిప్పుకోవడానికి రహస్య చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం, ఫిబ్రవరి 16న కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం ఉంటుంది. అదే రోజు మధ్యాహ్నం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుంది. అప్పటి వరకు ఈ ఉత్కంఠ కొనసాగేలా కనిపిస్తోంది.

అల్లం శ్రీనివాస్ రెడ్డి విమర్శల నేపథ్యం

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిన అల్లం శ్రీనివాస్ రెడ్డి, ఇప్పుడు తన పాత పార్టీపైనే తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. "కిడ్నాప్ రాజకీయాలు" అనే పదాన్ని ఉపయోగించడం ద్వారా ఆయన ఓటర్లలో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతను పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మౌనాన్ని ఆయన ప్రశ్నించడం వెనుక, పార్టీ కేడర్‌లో ధైర్యం నింపే ఉద్దేశం కనిపిస్తోంది.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సిఓఇ అలుగునుర్ విద్యార్థినులు

**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**

రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో 14వ తేదిన నిర్వహించిన జిల్లా స్థాయి కరాటె పోటిలో సిఓఇ అలుగునుర్ విద్యార్థినులు అండర్ 53 కేజీ విభాగంలో కార్యటగిరిలో జాదవ్ హాసిని ప్రథమ స్థానం, ఎల్.నందిని రెండవ స్థానంలో గెలుపొందినారు, జాదవ్ హాసిని రాష్ట్ర స్థాయికి ఎన్నిక కాబడినది. అండర్ 54 కేజీ క్యాటగిరిలో కొమిరె లాస్యప్రియ ప్రథమ స్థానంలో గెలుపొందింది. మరియు సిఎం కప్ రాష్ట్రస్థాయికి ఎన్నికయ్యారు. ఇదే రొజన అంబెడ్కర్ స్టేడియంలో నిర్వహించిన బాల్ బాడ్ మింటన్ లో గౌరిప్రియ, అమృత, రమ్యశ్రీ రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యారు. మెడల్స్ పొందిన వారిని



జోనల్ ఆఫీసర్ ప్రత్యుష గారు. సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం గెలుపొందిన విద్యార్థులను, పిఈటి అరుణను, కరాటే మాస్టర్ అయిలయ్యను అభినందించారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ నందు

- **స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మరియు సెలబ్రేషన్స్**
- **కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 14**

మహబూబాబాద్ జిల్లా లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ నందు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మరియు సెలబ్రేషన్స్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగ ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలలో 2025 26 సంవత్స సంవత్సరంలో దాదాపు 560 మంది విద్యార్థులతో విద్యా సంవత్సరం ఏ విధమైన ఒడిదుడుకులు లేకుండా అనేక వసతులు కల్పించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తూ ఆల్మానిక్ ఆధారంగా తరగతుల బోధన నిర్వహిస్తూ, అన్ని రకాల పరీక్షలలో విద్యార్థులు రాణించేలా సంసిద్ధం చేశామని, గత సంవత్సరంలో కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించార ని ఈ సంవత్సరం కూడా అన్ని గ్రూపులలోని విద్యార్థులు ర్యాంకులను సాధిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఐ ఈ.ఓ సిహెచ్ మదర్ గౌడ్ మాట్లాడుతూ మహబూబాద్ జిల్లాలోని ఒక గౌరవప్రదమైన విద్యార్థుల సంఖ్యతో అత్యుత్తమ



ఫలితాలతో ముందున్న కళాశాల ఈ బాలికల కళాశాలని, దీనికోసం కఠోరంగా శ్రమిస్తున్న ప్రిన్సిపల్ పొక్కుల సదానందాన్ని, అధ్యాపక బృందాన్ని అభినందించారు, వారు చేస్తున్న కృషికి మీరు మంచి రిజల్ట్ తీసుకొస్తేనే సార్థకత ఉంటుందని ఉన్న సమయాన్ని వృధా చేయకుండా మంచిగా చదువుకొని పరీక్షల్లో ఇబ్బందులు పడకుండా విజయం సాధించాలని ఆశీస్సులు అందజేశారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన జ(ప్రముఖ సైకాలజిస్ట్ గుడిబోయిన పూర్ణచందర్ మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఏ లక్ష్యాన్నైనా సులభంగా సాధిస్తారని ,అందులో ఆడవాళ్లు మానసికంగా చాలా స్ట్రాంగ్ అని, ఎటువంటి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు వెళ్తారని, వెళ్లాలని సూచిస్తూ ప్రతి విద్యార్థి తనను తానే ప్రేమించుకుంటూనే , తల్లిదండ్రులను మాత్రమే ప్రేమించాలని , సంబంధం లేని వ్యక్తులు ప్రేమ చూపినట్లు మాత్రమే నటిస్తారని , అది నిజమైన ప్రేమ కాదని, ప్రేమల వల్ల జీవితాన్ని ఆగం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులందరూ పాజిటివ్గా ఆలోచించాలని, మన ఆలోచనలన్నీ పాజిటివ్గా మొలచుకొని జీవితంలో రాణించాలని, ప్రపంచంలో విజేతలుగా నిలిచిన వారందరూ హరోరశ్రమ ద్వారా మాత్రమే విజేతలుగా నిలిచారని ,వారిని ఆదర్శంగా తీసుకొని ,అనవసర విషయాల జోలికి పోకుండా స్వీయ క్రమశిక్షణను పాటించి తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని తెలిపారు. ఇక్కడ ఉన్నత స్థాయిలో ఉన్న వాళ్ళందరూ కూడా గతంలో అనేక ఇబ్బందులకు ఎదురొడ్డు, పోరాడి ఈరోజు గౌరవమైన స్థాయిలో ఇక్కడ మీ ముందు ఉన్నారని, ఒక విజయం వెనుక ఎన్నో పరాజయాల అనుభవాలు ఉన్నాయని, మీరు ఆ విధంగా శ్రమిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉండవచ్చని అన్నారు, ఇంటర్మీ డియట్ స్థాయిలో సరైన మానసిక మరి పక్వత లేక విద్యార్థిని లు ప్రేమ అనే మాయలో చిక్కుకొని జీవితంలో ఘర్షణ వాతావరణం కొని తెచ్చుకుంటారని అలా కాకుండా స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని మంచి అవగాహనతో కష్టపడి విజయం సాధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కుమార్, గణేష్, సాదికలి ,చొప్పరి శ్రీనివాస్, రియాజ్ రవి కిరణ్, కిరణ్ కుమార్, స్వాతి, భార్గవి, సరిత ,కిరణ్ కుమార్, సురేందర్, నవీన్, స్వరూప సృజన , పూర్ణిమ, శ్రవణ్ కుమార్, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సత్యనారాయణ పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేసిన మార్కెట్ చైర్మెన్

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి పట్టణానికి చెందిన గీత కార్మికుడు పోతుగంటి బుర్ర ఎల్లయ్య గత రెండు రోజుల క్రితం తాడిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు మోకు జారడంతో కింద పడిపోయాడు ఆయనకు కుడి భుజం పక్కటెముకలు విరగడం జరిగింది. ఈ విషయం తెలుసుకుని మానవతా హృదయంతో వారి కుటుంబానికి పదివేలు (10,000/-) రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన చొప్పదండి మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్.




# సయ్యద్ ఆబేద్ హుస్సేన్ చిస్తిలిఉర్సు ఉత్సవాలు ప్రారంభం

హత్నూర మండలం

మండల పరిధిలోని కాసాల గ్రామ శివారులో గలఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఈనెల 17వ తేదీన హజ్రత్ సయ్యద్ ఆబేద్ హుస్సేన్ చిస్తి ఉర్సుఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని కార్యనిర్వాకులు అన్వర్ తెలిపారు 17వ తేదీన సందల్ ముబారక్ గంధం ఉంటుందని 18వ తేదీన చిరాగ్ దీపారాధన కార్యక్రమం ఉంటుందని అలాగే తర్వాత రోజు 19వ తారీఖున కాత్మా ఖురాన్ జిహారతు పాతియా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు



అన్వర్ తెలిపారు ఈ ఉర్సు ఉత్సవాలకు కర్ణాటక హైదరాబాద్ తదితర రాష్ట్రాలతో పాటు వివిధ జిల్లాల నుండి కూడా భక్తులు పాల్గొంటారని తెలిపారు ఈ మూడు రోజులపాటు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు తెలిపారు మూడు రోజులపాటు భక్తులకు రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ ఉత్సవాలకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనలని ఉత్సవాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు

# కంబాలపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 14**

మహబూబాబాద్ జిల్లా లో కంబాలపల్లి ప్రాథమిక పాఠశాల నందు ఈరోజు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది ప్రధానోపాధ్యాయురాలు జి లక్ష్మీ గారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందుతాయని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో విద్యార్థుల్లో క్రమశిక్షణ నెలకొల్పడంలో ఉపయోగకారిగా ఉంటాయని అభిప్రాయపడ్డారు భరత జాతి ఖ్యాతిని పేరు ప్రతిష్టలను పెంపొందించే వారిని సృష్టించేది



ఉపాధ్యాయ వృత్తి అని విద్యార్థిని విద్యార్థులు ఇట్టి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ గా సిహెచ్ కనకారాం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బాసంపల్లి సౌమ్య పాల్గొనడం జరిగినది. మండల విద్యాశాఖ అధికారిగా సిహెచ్ కనకారాం విధులు



నిర్వర్తించడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది అని భవిష్యత్తులో విద్యార్థులను తీర్చిదిద్దే ఉద్యోగంలో చేరుతానని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆవునూరి రవి, ఆర్ రాధిక, ఏ సువర్ణ, సిహెచ్ శ్రీజ , డి కవిత పాల్గొన్నారు.

# పుల్వామా అమరవీరులకు 'న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ' ఘననివాళి

షాద్ నగర్: పుల్వామా ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడిలో దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ల త్యాగాలను స్మరిస్తూ, షాద్ నగర్‌లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ నేతృత్వంలో కుంగ్ ఫు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమరవీరులకు నివాళు లర్పించారు.



**ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ..**

దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వీర సైనికుల త్యాగం వెలకట్టలేనిది. వారి శౌర్యం, దేశభక్తి ప్రతి భారతీయుడికి నిరంతరం స్ఫూర్తినిస్తాయి. భరతమాత ముద్దుబిడ్డల బలిదానాన్ని ఈ దేశం ఎప్పటికీ మరువదు.?అమరవీరుల స్మరణార్థం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అకాడమీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, జవాన్ల అమరత్వానికి సెల్యూట్ చేస్తూ అంజలి ఘటించారు.

# అంగరంగ వైభవంగ శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వనాద ఆలయం శివ రాత్రి సందర్భంగా

- **అంగరంగ వైభవంగా కాశీ విశ్వనాథ ఆలయం విద్యుద్దీపాలతో అలంకరణ**
- **పాత నేరేడ్మెట్ కాశీవిశ్వనాథ ఆలయం**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 14**

నేరేడ్మెట్ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి పరిధిలోని శివాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆయా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాలకు రంగులు వేశారు. ఓల్డ్ నేరేడ్మెట్ శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వనాద ఆలయంలో శివ రాత్రి సందర్భంగా చలువ పందిళ్లు వేయడంతో పాటు ఆలయ ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో తీర్చిదిదరు



విద్యుద్దీపాల అలంకరణలో శివాలయం శనివారం

నుంచి సోమవారం వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు ఉదయం గణపతి పూజ, అఖండదీపారాధన, మూల విగ్రహానికి ప్రత్యేక అభిషేకం. 15న సుప్రభాత సేవ, అమ్మవారికి ప్రత్యేక పూజలు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, సామూహిక అర్చనలు, లింగో ద్భవ సమయంలో పలు రకాల ద్రవ్యాలతో అభిషేకం. 16న తెల్లవారుజామున పార్వతి పరమేశ్వరుల కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సీతారాంనగర్లో కొలువు దీరిన అన్నపూర్ణ సహిత కాశి విశ్వేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 4.30గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకంతో ప్రారంభమయ్యే శివరాత్రి వేడుకలు రాత్రి 12గం టలకు లింగోద్భవ దర్శనం, రాత్రి 12. 31 గంటలకు శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి కల్యాణోత్సవంతో ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# రామేశ్వరాలయంలో 'మహా' బందోబస్తు..

## 100 మంది పోలీసులతో భద్రత కట్టుదిట్టం..

## డిసి పి శిరీష రాఘవేందర్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామేశ్వరం దేవాలయం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. శనివారం సాయంత్రం డిసిపి మరియు ఏసిపి ఆలయ పరిసరాలను పరిశీలించి, బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మొత్తం 100 మంది పోలీసు సిబ్బందిని




ప్రత్యేకంగా బందోబస్తు విధి నిర్వహణ కోసం నియమించారు. క్యూ లైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ మరియు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను డిసిపి ఆదేశించారు.ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంచుతామని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వారు పేర్కొన్నారు.రేపు తెల్లవారుజాము నుండే భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో, ఆలయ కమిటీతో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతలను పర్యవేక్షించనున్నట్లు అధికారులు తెలిపారు.

# మానుకోట మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ దేనా

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 14**

మహబూబాబాద్ మానుకోట చైర్మన్ పీఠం కాంగ్రెస్ మున్సిపాలిటీ పరిధిలో

కాంగ్రెస్ గూటికి 28వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర



అభ్యర్థి బోల రాజు 30వ వార్డు స్వతంత్ర అభ్యర్థి లావణ్య చరణ్ లు ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమామురళీనాయక్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు 20 కి చేరిన కాంగ్రెస్ కౌన్సిలర్ ల బలగం...



# షూటింగ్ ఆలస్యం.. ధనుష్‌కు లీగల్ నోటీసులు

కోలీవుడ్ నటుడు ధనుష్ మరోసారి చిక్కుల్లో పడ్డారు. తమిళ నిర్మాణసంస్థ తేనాండాళ్ ఫిల్మ్స్‌తో ధనుష్ వివాదం రోజురోజుకు ముదురుతోంది. కమిట్‌మెంట్ పూర్తి చేయకపోవడం వల్ల సినిమా ఆలస్యమవుతోందని.. రూ.20 కోట్లు నష్టపరిహారం చెల్లించాలని లీగల్ నోటీసులు పంపింది. ప్రస్తుతం ఈ విషయం కోలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది."2016లో ఈ నిర్మాణ సంస్థపై 'నాన్ రుద్రన్' సినిమా చేయడానికి ఆయన ఒప్పందం కుదుర్చుకున్నారు. తన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించాలని భావించారు. తర్వాత దర్శకుడు మారడంతో ధనుష్ (ఐఝఝ్ఱుఅబంఝ్ర) వారికి స్క్రిప్ట్ పూర్తిగా ఇవ్వలేదని నిర్మాణ సంస్థ ఆరోపణలు చేస్తోంది. దీని కారణంగా షూటింగ్ ఆలస్యం అవుతోందని దీంతో రూ.20కోట్లు నష్టం వచ్చిందని సంస్థ తెలిపింది. ధనుష్ ఇప్పటివరకు షూటింగ్‌కు హాజరుకాలేదని.. దీన్ని పక్కనపెట్టి ఇతర చిత్రాలను అంగీకరిస్తున్నారని లీగల్ నోటీసులు పంపింది. దీనిపై హీరో టీమ్ ఇంకా స్పందించలేదు. ప్రస్తుతం ధనుష్ తన 55వ సినిమాలో నటిస్తున్నారు. 'డీ 55' (ఔ55) వర్కింగ్ టైటిల్‌గా రూపొందుతోన్న ఈ సినిమాలో శ్రీలీల సాయి పల్లవి హీరోయిన్లుగా కనిపించనున్నారు.


# తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ ప్రాథమిక సంఘాల అభివృద్ధి సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం





**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 14(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సంఘ భవనంలో తెలంగాణ స్టేట్ విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సంఘాల అభివృద్ధి సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా వ్యవస్థాపకులు తొవిటి సదానంద చారి అధ్యక్షత వహించారు,సమాఖ్య రిజిస్ట్రేషన్ నం. 1299/2016గా దాదాపు 10 సంవత్సరాలుగా కొనసాగుతోందని, మధ్య మధ్యలో సమావేశాలు నిర్వహిస్తూ కార్యవర్గ ఎన్నికలు జరుపుకున్నామని పేర్కొన్నారు. అయితే, సభ్యులందరి సమక్షంలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేయాలని తీర్మానించి ఆమోదించారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా పోలోజు రాజ్‌కుమార్ వ్యవహరించారు.నూతన రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర అధ్యక్షులు తొవిటి సదానంద చారి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకారపు రమేష్, పాలోజు రామానుజచారి, బాణాల శ్రీకాంత్ చారి ఉపాధ్యక్షురాలు కందుకూరి వనజ, మాచనపెల్లి కవిత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటూరి విద్యాసాగర్ అదనపు ప్రధాన కార్యదర్శి రామగిరి లింగయ్య రాష్ట్ర కోశాధికారి కాసుల కిరణ్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పోలోజు రాజ్‌కుమార్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు: రామగిరి నరసింహాచారి, కలకోట శారద, వలబోజు వెంకటరమణరాష్ట్ర మీడియా ఇంచార్జ్ కందుకూరి మహేశ్వర చారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కానుకుట్ల సంపూర్ణ, దుంపేట అరుణ, కందుకూరి జ్యోతి, మాచనపెల్లి రజిత, కోటోజు జ్యోతి రాణి, బండ శంకరయ్య తదితరులు.చర్చించిన ముఖ్య అంశాలు:రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్టేట్ విశ్వబ్రాహ్మణ కోపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ను నిర్వీర్యం చేస్తున్న అంశంపై చర్చించారు.గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 10 సంవత్సరాలుగా సొసైటీలకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించి పెండింగ్‌లో ఉంచిన విషయంపై చర్చించారు. ప్రస్తుత ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల అమలుపై చర్చించారు. 2026-27 మార్చి బడ్జెట్ సమావేశాల్లో విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లు కేటాయించి ప్రాథమిక సహకార సంఘాలకు సబ్సిడీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.సమాఖ్య కార్యవర్గ పదవీకాలం ముగి యడంతో నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించాలనే అంశంపై చర్చించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తొవిటి సదానంద చారి, ప్రధాన కార్యదర్శి మాటూరి విద్యాసాగర్, కోశాధికారి కాసుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.




# రోషన్ హీరోగా ఏమో ఏమో ఇది మూవీ

ఛాంపియన్ హీరో రోషన్ మేక టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే క్లాసిక్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. వాలెంటైన్స్ డే సందర్భంగా శనివారం ఈ సినిమా టైటిల్‌తో పాటు 'ద ఫస్ట్ బ్రీజ్' పేరుతో ఒక చిన్న గ్లింప్స్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటివరకు 'హిట్' సిరీస్, 'సైంధవ్' వంటి ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్లతో మెప్పించిన శైలేష్ కొలను, ఈసారి పూర్తి భిన్నంగా రొమాంటిక్ కామెడీ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. ఈ గ్లింప్స్‌లో హీరో రోషన్ (అభయ్) తన తల్లితో అమ్మాయిల గురించి, నేటి తరం రిలేషన్ షిప్స్ గురించి చేసే కామెడీ సంభాషణలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రోషన్ సరసన 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ (అపూర్వ పాత్రలో) కథానాయికగా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన హేషామ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 దసరా కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

# 'ధురంధర్'లో విలన్ రోల్ మిస్సయారా?.. నాగార్జున క్లారిటీ..!






కథానాయకుడిగానే కాదు, ప్రత్యేక పాత్రల్లోనూ మెరుస్తున్నారు నాగార్జున ఇటీవల 'కూలీ'లో ప్రతినాయకుడు సిమన్ పాత్రలో నటించి మెప్పించారు. సినిమా ఫలితం ఎలా ఉన్నా, ఆయన పాత్ర, నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఈ నేపథ్యంలో నాగార్జున ఓ మంచి అవకాశాన్ని పోగొట్టుకున్నారంటూ సామాజిక మాధ్యమాల వేదికగా వార్తలు హల్ చల్ చేశాయి. తాజా బాలీవుడ్ సంచలనం 'ధురంధర్'. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా ఆదిత్యధర్ రూపొందించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఇందులో రెహమాన్ డెకాయిత్ పాత్రలో అక్షయ్ ఖన్నా అదరగొట్టారు. ఈ పాత్ర కోసం చిత్ర బృందం నాగార్జునను సంప్రదించిందని వార్తలు వచ్చాయి. 'కూలీ' కారణంగానే 'ధురంధర్'లో రెహమాన్ పాత్రను వదులుకున్నారంటూ పలు వార్తలు రాసుకొచ్చారు. దీనిపై నాగార్జున స్పందించారు. అక్షయ్ ఖన్నా పాత్రను మీకు ఆఫర్ చేశారట నిజమేనా? అని ప్రశ్నించగా 'అలాంటిదేమీ లేదు. నాకు ఎవరూ ఏ పాత్ర చేయమని అడగలేదు. అయితే, 'ధురంధర్' సూపర్‌మూవీ. ఆదిత్యధర్ అద్భుతంగా దర్శకత్వం వహించారు. ఆయన తీసిన 'ఉరి' మూవీ కూడా ఇష్టమే. 'ధురంధర్'లో అందరూ చక్కగా నటించారు. అక్షయ్‌ఖన్నా నటన సినిమాకే హైలైట్. సీక్వెల్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. అది కూడా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా" అని అన్నారు.

ఇక నాగ్ 100వ సినిమా గురించి అడగ్గా 'మేమేమీ తొందరపడటం లేదు. సినిమా చకచకా పూర్తి చేసేయాలన్న ఆలోచన లేదు. దానిని ప్రత్యేక మూవీగా తీర్చిదిద్దాలనుకుంటున్నాం. 'ధురంధర్' చూసిన తర్వాత ఒక విషయమైతే అర్థమైంది. ప్రేక్షకులు అంతర్జాతీయ ప్రమాణాలతో తీసిన కథలను చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు" అని అన్నారు. ప్రస్తుతం నాగ్ తన 100వ సినిమా 'చఖఱఅస్త్ర100'పై దృష్టి సారించారు. కార్తీక్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనుంది. అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ మూవీని యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దుతున్నారు. మరోవైపు 'ధురంధర్2' విడుదలకు రెడీ అవుతోంది. మార్చి 19న ఈ మూవీ హిందీతో పాటు, తెలుగు, తమిళ భాషల్లోనూ విడుదల కానుంది.

## ఘట్టమనేని మరో వారసుడు జయకృష్ణ ఎంట్రీ శ్రీనివాస మంగాపురం మూవీ పోస్టర్ విడుదల

వాలంటైన్స్ డే సందర్భంగా తెలుగు సినీ ప్రియులకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది. విడుదలైన పోస్టర్‌లో 'ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని, వెయ్యేళ్ళ నా ఈ ఎడబాటుని' అంటూ కథానాయకుడు శ్రీను మంగతో చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.




ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. ఇక ఈ సినిమాకు ఆర్ ఎక్స్ 100, మంగళవారం చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా మరియు ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# ఏప్రిల్ 1న మ పెళ్లి నిజమే

## ర్యూమర్స్‌పై చమత్కరించిన మృణాళ్ ఠాకూర్

సినీ ఇండస్ట్రీలో రూమర్స్ అనేవి కొత్త విషయం కాదు. ఇద్దరు నటీనటులు కలిసి ఒక ఈవెంట్‌లో కనిపించినా, సోషల్ మీడియాలో వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. ఇదే పరిస్థితి ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరియు బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విషయంలో కూడా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ రూమర్స్‌కు అసలు కారణం ఒక పార్టీ. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ ఇద్దరూ కలిసి కనిపించడంతో మొదట సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దానికి తోడు మృణాల్ నటించిన ఓ సినిమా ఈవెంట్‌కు ధనుష్ హాజరుకావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వరుసగా వినిపించాయి. మృణాల్ గతంలో 'మేము కేవలం మంచి స్నేహితులమే' అని చెప్పినా కూడా ఈ ప్రచారానికి బ్రేక్ పడలేదు. కొందరు అయితే మరో అడుగు ముందుకేసి వాలెంటైన్స్ డే రోజున అంటే ఫిబ్రవరి 14న వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు సృష్టించారు. ఇటీవల తన హిందీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ ఠాకూర్‌ను ఈ విషయంపై ప్రశ్నించారు. ఫిబ్రవరి 14న ధనుష్‌తో పెళ్లి చేసుకుంటున్నారా?' అని అడగగా మృణాల్ నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. ఫిబ్రవరి 14 కాదు ఏప్రిల్ 1న చేసుకుంటానేమో. ఎందుకంటే అది ఏప్రిల్ ఫూల్స్ డే కదా!' అంటూ చమత్కరించింది. ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. అదే ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ, 'ఈ రూమర్స్ ఎక్కడి నుంచి వచ్చాయో కూడా నాకు తెలియదు. కొందరు 'మృణాల్ పెళ్లి అధికారికంగా ఖరారు అయింది' అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది నిజంగా భయంకరంగా ఉంది' అని చెప్పింది. ఇలా క్లియర్ క్లారిటీ ద్వారా ధనుష్‌తో పెళ్లి వార్తలకు మృణాల్ పూర్తిగా చెక్ పెట్టినట్టే అయ్యింది.



# లోపేశ్ కకనగరాజ్ హీరోగా డిసి

'ఖైదీ', 'విక్రమ్', 'కూలీ' వంటి విజయవంతమైన చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేశ్ కనగరాజ్ ఇప్పుడు నటుడిగా మారబోతున్నారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'డీసీ' . ఈ సినిమాకు అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తుండగా.. సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. లోకేశ్ కనగరాజ్ సరసన వామికా గబ్బీ కథానాయికగా నటిస్తుంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను వాలంటైన్స్ కానుకగా విడుదల చేసింది చిత్రయూనిట్. గ్లింప్స్ లో లోకేష్ కనగరాజ్ ఇంటెన్స్ అండ్ రా లుక్ లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. లోకేష్ ఇందులో దేవదాస్ పాత్రలో కనిపించబోతున్నాడు.



## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలి




**జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం, విశాఖపట్నం,ఫిబ్రవరి15**

స్థానిక సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల లోని గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ ఆధ్వర్యంలో 13 ఫిబ్రవరి 2026న వార్షిక కార్యక్రమాల ముగింపు సభ మరియు సర్టిఫికెట్ ప్రదానం ఘనంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా క్లబ్ కన్వీనర్ మరియు బోటనీ విభాగాధిపతి డా. కె. మాణిక్య కుమారి ప్రసంగిస్తూ, వాతావరణ మార్పుల పెరుగుతున్న ప్రభావాల దృష్ట్యా విద్యార్థులు పర్యావరణ పరిశీలన మరియు పరిరక్షణ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. యువత పర్యావరణ పరిరక్షణలో ముందుండి, నిరంతర మొక్కలు నాటే కార్యక్రమం కార్యక్రమాలు చేపట్టి, జీవ వైవిధ్య సంరక్షణకు కట్టుబడి, గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను తగ్గించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్లబ్ విద్యార్థి అధ్యక్షురాలు ఏ. సంజనా, క్లబ్ లక్ష్యాలు మరియు ఉద్దేశాలను వివరించి, గత విద్యా సంవత్సరంలో నిర్వహించిన పర్యావరణ హిత కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు, పోటీలు మరియు వృక్షారోపణ కార్యక్రమాలపై వార్షిక నివేదికను సమర్పించారు.

తదనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మరియు సభ్యులకు మెరిట్ మరియు సభ్యత్వ సర్టిఫికెట్లు అందజేయబడినవి. విద్యార్థులు ఉత్సాహభరిత సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో కార్యక్రమానికి మరింత ఆకర్షణను తీసుకువచ్చారు.

డా. ఎన్. నాగరాజు, డా. పద్మ సుందరి మరియు క్లబ్ కార్యవర్గ సభ్యులు ఫింపుల్, శ్రావణి, కీర్తన, మేఘన, రాధిక, రేణుక వర్షిణి, లహరి కార్యక్రమానికి హాజరయ్యారు. చివరగా, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి, హరిత భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.


## గుండెపోటు తో మరణించిన పట్లవీడు విఆర్ఏ ఇసాక్



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 14;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన విఆర్ఎ ఇసాక్ శనివారం తెల్లవారుజామున గుండెపోటు తో మరణించారు. ఆయన మరణవార్త విషయం తెలుసుకున్న వెల్దుర్తి మండల ఎంఆర్ఓ రాజశేఖర్ నాయక్ పట్లవీడు లోని ఇసాక్ భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. అలాగే పట్లవీడు టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు ఇసాక్ భౌతిక కాయానికి నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా మట్టి ఖర్చులు నిమిత్తం ఎంఆర్ఓ రాజశేఖర్ నాయక్ రెవెన్యూ డిపార్ట్మెంట్ తరుపున 25 వేల రూపాయలు, బత్తుల అంకమరావు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల ఎంఆర్ఓ రాజశేఖర్ నాయక్, పట్లవీడు విఆర్ఓ గోసుల శ్రీనివాసరావు, తుకారాం, వాడపల్లి కోటయ్య(విఆర్ఎ), నక్క జానకి రామయ్య(విఆర్ఎ), రెవెన్యూ సిబ్బంది, టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు, బత్తుల కొండలు (బీసీ కొండలు), కండ్లకుంట సొసైటీ ఛైర్మన్ బోయిన చిన్న లింగయ్య, ముక్కంటి,మక్కెన చలమయ్య, వాడపల్లి దాసు, వాడపల్లి ఏసు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కొత్త కరెంట్ స్తంభం వేయండి సార్ : పట్లవీడు గ్రామ ప్రజలు



**జనసముద్రంన్యూస్ , వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 14 ;**

ఈ పురాతన కరెంట్ స్తంభం 1976 వ సంవత్సరంలోది. ఇది పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం పట్లవీడు గ్రామంలోని రిటైర్డ్ విఆర్ఓ గారి ఇంటి వద్ద మనకు దర్శనమిస్తుంది. ఈ స్తంభం పాతబడి, లోపల ఇనుప చువ్వలు బయటికి కనిపిస్తూ... పొరపాటున తగిలినచో కరెంట్ షాక్ వస్తుంది. ఇంతకు ముందు అక్కడే నివాసం ఉంటున్న ఓ మహిళ కి కరెంటు షాక్ వచ్చిన సందర్భం ఉంది. కావున ఇప్పటికైనా పెద్ద ప్రమాదం జరిగి ఎవరి ప్రాణాలు పోక ముందే, విద్యుత్ అధికారులు శ్రద్ధ తీసుకొని, త్వరితగతిన పాత స్తంభం స్థానం లో కొత్త స్తంభం వేసి సమస్య పరిష్కారిస్తారని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి వెండి బహుకరణ.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 14 ద్వారకాతిరుమల .**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన ఐ .ఎస్ జగన్నాథపురం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి శనివారం ఉదయం దాత సుమారు 5 కేజీల 660 గ్రాములు వెండి శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి కి వెండి కవచం బహూకరించారు. ద్వారకాతిరుమల మండలం లక్ష్మీపురం కి చెందిన కొచ్చర్ల కోట సత్య వెంకట లక్ష్మి నరసింహ దంపతులు ఆలయంలో ద్వారకాతిరుమల దేవస్థానం ఈవో యర్రం శెట్టి భద్రాజి కి అందించారు. అనంతరం దాతలను అభినందించి, స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఏఈఓ రమణ రాజు, ఏఈఓ నటరాజు రావు తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవో వెంకటరత్నం పదవీ విరమణ: సత్కరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్




**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఫిబ్రవరి 14/ జనసముద్రం న్యూస్ :**

రంగంపేట మండల డిప్యూటీ ఎంపీడీవో పసలపూడి వెంకటరత్నం పదవీ విరమణ కార్యక్రమం సీతానగరంలోని జీవీకే కళ్యాణ మండపంలో శనివారం జరిగింది.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి సామ్యూల్ జవహర్ ముఖ్యఅతిథిగా హాజరై, వెంకటరత్నం -సుజ్ఞాన కుమారి దంపతులను శాలువాతో సన్మానించారు. విలేజ్ డెవలప్మెంట్ ఆఫీసర్‌గా ప్రస్థానం ప్రారంభించి, అంచలంచెలుగా ఎదిగిన వెంకటరత్నం ఎక్కడా ప్రలోభాలకు లొంగకుండా విధి నిర్వహణలో ఆదర్శంగా నిలిచారని జవహర్ కొనియాడారు. కరోనా, వరదల సమయంలోనే కాకుండా, ఏజెన్సీ ప్రాంతాల్లో వెంకటరత్నం దంపతులు చేసిన సామాజిక సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. పురుషోత్తపట్నంలో అనాథలు, వృద్ధులకు ఆశ్రయం కల్పించి, విద్యను అందిస్తూ వారు చేస్తున్న సేవలను మిగిలిన ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు, నాయకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మదనపల్లి కిడ్నీ రాకెట్ కేసులో మరో నిందితుడు అరెస్ట్ : డిఎస్పీ



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 14 ఫిబ్రవరి :**

మదనపల్లి కిడ్నీ రాకెట్ కేసులో ఆ10 నిందితుడు నార్ల వెంకటేశ్వర్లును పోలీసులు అరెస్టుచేశారు. మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర, 2టౌన్ సీఐ రహీముల్లా శనివారం తెలిపిన వివరాలు.. అన్నమయ్య జిల్లా, మదనపల్లి ఎస్బిఐ కాలనీలోని గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా కిడ్నీ రాకెట్ వ్యవహారం గత ఏడాది వెలుగు చూడటం పాఠకులకు తెలిసిందే. ఈ కేసులో 9మంది ఇప్పటికే అరెస్టు కాగా, తప్పించుకు తిరుగుతున్న కృష్ణాజిల్లా, కాండ్రేగులకు చెందిన A10 ముద్దాయి నార్ల వెంకటేశ్వర్ల(47) ను అరెస్టు చేశామని డిఎస్పీ తెలిపారు.

## కోరికలు తీర్చే ఒంటిమిట్ట కాశీవిశ్వేశ్వరుడు మహాశివరాత్రి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 14:**

భక్తుల కోరికలను తీర్చే బోళా శంకరుడిగా ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీశ్రీ కాశీవిశ్వేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తయ్యాయి. మండల కేంద్రమైన ఒంటిమిట్ట చెరువు కట్టపై ప్రశాంత వాతావరణంలో వెలసిన ఈ ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక క్షేత్రంగా నిలుస్తోంది.

ఆదివారం జరగనున్న మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజాము నుంచే స్వామివారికి విశిష్ట పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆలయ ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య ఆధ్వర్యంలో భక్తుల ఆర్థిక సహకారంతోఉత్సవాలనుఘనంగానిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. స్వామివారి దర్శనార్థం విచ్చేసే భక్తుల కోసం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

ఈ ఆలయంలో ప్రతిష్టించబడిన శివలింగం ప్రత్యేక



ఆకర్షణగా నిలుస్తోంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని పవిత్ర నర్మదా నదిలో స్వయంభువుగా లభించిన బ్రహ్మసూత్రబాణలింగాన్నివారణాసిలోని వారణాసిలో జలాభిషేకం చేసి, 2001 సంవత్సరంలో ఒంటిమిట్టలో ప్రతిష్టించారు. అప్పటి నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ కోర్కెలు నెరవేర్చాలని ప్రార్థిస్తున్నారు. ఈ దేవాలయాన్ని కీర్తిశేషులు వెంకయ్య స్వామి నిర్మించారు. అప్పటి నుంచి ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతూ వస్తోంది. ప్రతి సోమవారం దాతల సహకారంతో వృద్ధులు, వికలాంగులు, అనాథలు, యాత్రికుల కోసం రాగి సంగటిచెనక్కాయల పచ్చడి వడ్డించడం ఇక్కడి విశేషం. సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని ధర్మకం

తెలిపారు. కోరికలు నెరవేరిన అనంతరం అనేకమంది భక్తులు తిరిగి వచ్చి తమ మొక్కులు తీర్చుకోవడం ఈ క్షేత్ర విశిష్టతను తెలియజేస్తోంది. చెరువు కట్టపై ఉన్న చల్లటి, ప్రశాంత వాతావరణం కారణంగా యాత్రికులు, బాటసారులు ఇక్కడ సేదతీరేందుకు అనుకూలంగా ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆధ్యాత్మికత, సేవా భావం, ప్రశాంతతకు ప్రతీకగా నిలిచిన ఒంటిమిట్ట కాశీవిశ్వేశ్వర ఆలయం భక్తుల విశ్వాసానికి చిరస్మరణీయ క్షేత్రంగా మారింది.

## నిబంధనల ఉల్లంఘన - రెండు ఇసుక లారీలు సీజ్

**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 14 / జనసముద్రం న్యూస్ :**

మండలంలోని మూనికూడలి గ్రామ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు లారీలను అధికారులు శుక్రవారం రాత్రి సీజ్ చేశారు. శనివారం జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి ఈ వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఫిబ్రవరి 13 రాత్రి మూనికూడలిలోని పట్టాభూముల రీచ్‌లో అధికారులు తనిఖీలు చేపట్టమని, ఎన్జీటీ నిబంధనల ప్రకారం ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు మాత్రమే అనుమతి ఉండగా, రాత్రి 10 గంటల సమయంలో ఇసుక లోడింగ్ చేసి పర్మిట్లు జారీ చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు.



అలాగేనిబంధనలు ఉల్లంఘించిన AP39WL9159, AP39V1179 వాహనాలను సీజ్ చేసి, ఓవర్ లోడ్‌పై చర్యల కోసం రవాణా శాఖకు సిఫార్సు చేశారు. సదరు రీచ్‌కు సంబంధించిన 'శాండ్ సప్లై పాయింట్ ఐడీ'ని అధికారులు బ్లాక్ చేశారు. పట్టా



భూముల యజమానులకు నోటీసులు జారీ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో సర్వేయర్ పట్నాల శ్రీనివాస్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాచర్ల లో ఘనంగా జరిగిన... ఉమ్మడి ఏపీ తొలి దళిత మాజీ సిఎం దామోదర సంజీవయ్య జయంతి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 14 ;**

ఉమ్మడి ఏపీ కి తొలి దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదరసంజీవయ్య105వజయంతికార్యక్రమాన్నిశ నివారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బీసీ నవ చైతన్య వేదిక సంఘకార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. మొదటిగా దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం

**రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ..**

ఈ దేశంలో తొలి దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య చిరస్మరణీయుడని, ఆయన అందించిన సేవలు మరువలేనివని, రాష్ట్రంలో, కేంద్రంలో అనేకమైన మంత్రి పదవులు చేపట్టి ఆ పదవులకు వన్నెతెచ్చిన మహానుభావుడు దామోదర సంజీవయ్య అని ప్రసాద్ అన్నారు. దళిత బహుజన బీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపొగు జార్జి మాట్లాడుతూ.. కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలో 14.2.1921న ఒక దళిత కుటుంబంలో జన్మించి ఉన్నత స్థాయికి ఎదిగి ఉమ్మడి ఏపీ సిఎం గా



బాధ్యతలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించినటువంటి మహోన్నత వ్యక్తి దామోదర సంజీవయ్య అని అన్నారు.

శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ.. దామోదర సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన సేవలను కొనియాడారు.

న్యాయవాది జీజేరావు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య కష్టపడి చదువుకొని రాజకీయంగా అనేకమైన పదవులు



చేపట్టడం జరిగిందని యువత సంజీవయ్య ను స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు.

బిసి నవ చైతన్య వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ.. పేదవాడు ముఖ్యమంత్రి పదవి చేపట్టడం దామోదర సంజీవయ్య ఒక నిదర్శనమని ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ పేద కులాలంతా కలిసి ఐక్యంగా ఉండి రానున్న ఎన్నికల్లో మాచర్ల నియోజకవర్గంలో బీసీ అభ్యర్థిని ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకుడు పరిమళ్ళ రాజారావు పాల్గొన్నారు.

## యల్.బి .ఆర్.సి.ఇ లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

**మైలవరం ఫిబ్రవరి 14:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లోని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హానరరీ ఛైర్మన్ & కో ఫౌండర్ శ్రీ.లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి , చైర్మన్ శ్రీ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

**ఈ సందర్భంగా జయ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ**

పూర్వ విద్యార్థులు వివిధ దేశాలలో ఉన్నతమైన ఉద్యోగాలను నిర్వహిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు పూర్వ విద్యార్థులు తమకు వీలున్నప్పుడు కళాశాలకు విచ్చేసి తగు సలహాలు ప్రస్తుత విద్యార్థులకు వారి యొక్క అనుభవాలను

పంచుకోవాలని తెలిపారు. కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాద రెడ్డి లో మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో అవసరమని మరియు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు దేశ, విదేశాల నుండి పాల్గొని వారి విలువైన సలహాలను పంచుకున్నశీదుకు కృతజ్ఞతలు తెలియచేసారు. కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి




రెండవ శనివారంను "పూర్వ విద్యార్థుల దినోత్సవం"గా జరుపుతున్నామని , కళాశాలలో ఏఐసిటి ఈ -ఐడియా ల్యాబ్ కు పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు ప్రసంగిస్తూ యల్.బి.ఆర్.సి.ఇ విద్యార్థిని, విద్యార్థులు వివిధ రంగాలలో ఎంతో ప్రతిభ కనపరుస్తున్నారని, వివిధ స్థాయిలలో కంపెనీ యజామాన్యాల నుండి, ప్రతినిధుల నుండి ప్రశంసలు అందుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఈ కళాశాలలో చదువుకొని ఉన్నత స్ధానానికి చేరుకున్నందుకు ఆనందంగా ఉన్నదని తెలిపారు అనంతరం కళాశాలకు విచ్చేసిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు తమ పని చేస్తున్న కంపెనీలోని




అనుభవాలను తమ అధ్యాపకుల ముందు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో 2001-2005 బ్యాచ్ విద్యార్థులు రీ యూనియన్ మరియు మిగతా సంవత్సరాల వివిధ విభాగాలకు చెందిన 200మందికి పైగా పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో కళాశాల లకిరెడ్డి బాలిరెడ్డి ఛారిటబుల్ ట్రస్టీలు లకిరెడ్డి పసంద్ కుమార్ రెడ్డి , లకిరెడ్డి రాజ్ కుమార్ రెడ్డి , గోగులమూడి సాంబశివా రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ .బి.రమేష్ రెడ్డి డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, వివిధ విభాగాలకు చెందిన కో ఆర్డినేటర్స్ మరియు స్టూడెంట్ కో ఆర్డినేటర్స్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్ .టి.అనిల్ రాజు వ్యవహరించారు.

## మహా శివరాత్రి కి ముస్తాబైన వెల్వడం బాల కోటేశ్వర స్వామి దేవాలయం

**మైలవరం ఫిబ్రవరి 14:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూ లైన్ ల పనులను పర్యవేక్షిస్తున్న తోట తిరుపతిరావు మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని వెల్వడం గ్రామంలో ఉన్న బాల కోటేశ్వర స్వామి దేవాలయం నూతన శోభను సంతరించుకుంది.

ఈ నెల 15-02-2026 ఆదివారం నుండి మూడు రోజులపాటు జరిగే తిరుణాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీస్ సీసీ కెమెరాల మధ్య ఈ మూడు రోజులు పాటు మహాశివరాత్రి వేడుకలను నిర్వహించనునట్లు నిర్వాహకులు తెలిపారు



## దివ్యాంగుల సేవలో డాక్టర్ బాబు జన్మదిన వేడుకలు

**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 14 / జనసముద్రం న్యూస్ :**



సీతానగరానికి చెందిన డాక్టర్ రమేష్ బాబు పుట్టినరోజును పురస్కరించుకుని గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. శాటిలైట్ సిటీ (రమణయ్యపేట) రోడ్డులోని శ్రీ ఆదర్శ దివ్యాంగుల ఆశ్రమంలో ఆయన ఈ వేడుకలను నిర్వహించారు. ఆశ్రమ నివాసితులకు ఉదయం టిఫిన్ మరియు భోజన వసతులు కల్పించారు. ఆశ్రమ అవసరాల కోసం ఒక గ్యాస్ స్టవ్ మరియు రెండు ఫ్యాన్లను బహుకరించారు. ఈ వితరణ ఆయన సేవాతత్పరతకు నిదర్శనమని ఆశ్రమ నిర్వాహకులు కొనియాడారు. ఆయన నిండు నూరేళ్ల ఆరోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆశ్రమ దివ్యాంగులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## మంత్రి లోకేష్ గారి ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**, మైలవరం, ఫిబ్రవరి 14: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమావేశంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని కూటమి ప్రజాప్రతినిధుల కోసం ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి లోకేష్ శనివారం నిర్వహించిన ఆత్మీయ విందులో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తో పాటు ఆయన సతీమణి శ్రీమతి శిరీష కుమారుడు ధీమంత్ సాయి , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ సమీక్షలు, పనితీరు అంచనాలే కాకుండా పార్టీకి దిశానిర్దేశం చేసే వ్యూహ రచనలకు, పార్టీ కోసం కట్టుబాటుతో ముందుకు సాగే వారికి ఈ సమావేశాలు ప్రోత్సాహంగా నిలుస్తున్నాయన్నారు. క్రమశిక్షణ, ఆత్మీయతతో ఐక్యత ధోరణితో తెలుగుదేశం అధిష్టానం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు.రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇది ఒక నూతన అధ్యాయమన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకులు, వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాల గురించి తెలుసుకునేందుకు ఇటువంటికార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయం. ఇంతటి ఆత్మీయత పంచే నాయకులు, పార్టీతో పయనం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు.

## ఎల్ ఓ సి . సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**మైలవరం ఫిబ్రవరి 14: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**



ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం, గణపవరం గ్రామానికి చెందిన.. మల్లికేశ్వరపు శివన్నారాయణ .. అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా.. గణపవరం గ్రామ టిడిపి నాయకులు.. మండల క్లస్టర్ ఇంచార్జ్, ఎన్.శ్యాం ప్రసాద్ ఈ విషయాన్ని మైలవరం ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లగా.. వెంటనే.. ఒక్కరోజులోనే 1,04,152,/- రూపాయల..“ఎల్ఓసి“కాపీనిచేతిలోపెట్టి, ఆ కుటుంబాన్ని ఆదుకొని, ధైర్యం చెప్పారు.అలానే.. నిరుపేదల పాలిట వరంలా, తన,మన తారతమ్యం లేకుండా.. ఎల్ ఓ సి లను, సీఎంఆర్ఎఫ్ చెక్కులను, నియోజకవర్గ వ్యాప్తంగా.. కోట్లాది రూపాయలను, ఎంతోమంది పేదవాళ్ల వైద్య సహాయార్థం అందిస్తూ, నిరంతరం పనిచేస్తున్న.. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,. మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ గారికి, అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి,ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న, పొందిన, పేద, మధ్య తరగతి ప్రజలందరూ... రుణపడే ఉంటారని,.. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న వసంత కృష్ణ ప్రసాద్ గారికి మైలవరం నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ....

ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షులు.. జె. గోపాలస్వామి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వేములు బాబు అక్కల రమణారెడ్డి, లిఉమ్మా రమణారెడ్డి, గుంటకవెంకటేశ్వరరెడ్డి (నాని)గారు, పి అంబేద్కర్ గుణగంటి రాజేష్, నిమ్మకూరి జమలయ్య,లిబెల్లంకొండ రాజేష్,తాళ్ల రామకృష్ణ, మిక్కిలి వెంకట్రావులిపి. జాన్ రామారావు టి. రామచంద్రరావు.తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అహ్మద్ అలీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన షఫీ నాయక్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 14**

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లె మండలం చింతకుంట పల్లె కు చెందిన బూత్ కో కన్వీనర్, టిడిపి నాయకులు షేక్ అహ్మద్ అలీ కి లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎం డి షఫీ నాయక్ హాస్పిటల్ నందు కేక్ కట్ చేసిన శుభాకాంక్షలు తెలియ చేసినారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రవీంద్ర ఎస్ యమ్ అహ్మద్, మల్లినాయుడు, మస్తాన్, రియాజ్, చిన్నప్ప, తదితరులు పాల్గొన్నారు

## చిన్న వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 14 ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు సందర్భంగా ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది.గోవింద నామాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు.దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూలైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు,నిత్య అన్నదానం భక్తులతో రద్దీగా మారాయి. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలో దర్శనానికి అనుమతించారు. భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి వై. భద్రాజి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైనా అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

## నేత్ర పర్వంగా శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి గ్రామోత్సవం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 14 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్రపాలకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామివారిమహాశివరాత్రిబ్రహ్మోత్సవాలు సందర్భంగాస్వామివారిగ్రామోత్సవంనేత్రపర్వంగా జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లను నంది వాహనంపై కొలువు దీర్చి విశేష పుష్పలంకారాలు చేసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామికి హారతి ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. క్షేత్ర పురవీధుల్లో స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది.ఉదయం వేద పారాయణ, స్వామివారి అభిషేకములు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు.

## దేశంలోనే మొదటి దళిత ముఖ్యమంత్రిగా ఎదిగిన నాయకుడు దామోదరం సంజీవయ్య- అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 14:**

దామోదరం సంజీవయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సేవా దృక్పథాన్ని పెంచుకోవాలని, దేశంలోనే మొదటి దళిత ముఖ్యమంత్రిగా ఎదిగిన నాయకుడు దామోదరం సంజీవయ్య అని సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ పేర్కొన్నారు.

శనివారం ఉదయం మదనపల్లి కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్లో దామోదరం సంజీవయ్య 105వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య దళిత కుటుంబంలో పేదరికంలో పుట్టాడని, అట్టడుగు స్థాయి నుండి దేశంలోనే మొదటి దళిత ముఖ్యమంత్రి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా, కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా పదవులను అధిరోహించి తన జీవితాన్ని సమాజం కోసం త్యాగం చేశారన్నారు. మద్రాసు లో లా చదువుకొని తర్వాత రాజకీయాలలోకి అడుగుపెట్టి ముఖ్యమంత్రి స్థాయికి మరియు కేంద్ర మంత్రివర్గంలో పనిచేసే స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏఐసీసీ ప్రెసిడెంట్ గా




రెండేళ్లు పనిచేశారని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాదులో ఉన్న సంజీవయ్య పార్కుకు ఆయన జ్ఞాపకార్థం సంజీవయ్య పార్క్ అని నామకరణం చేశారన్నారు.

అలాగే విశాఖపట్నంలోని లా విశ్వవిద్యాలయాన్ని ఆయన జ్ఞాపకార్థం దామోదరం సంజీవయ్య లా విశ్వవిద్యాలయంగా నామకరణం చేశారన్నారు. టీచర్లకు పింఛన్లు అందుతున్నాయి అంటే దానికి కారణం దామోదరం సంజీవయ్య అని, బడుగు బలహీన వర్గాలకు భూమి అందేలా ఎన్నో భూ సంస్కరణలను చేపట్టారని పేర్కొన్నారు. ఆయన జీవితాంతం సమాజ హితం కోసం పోరాడారన్నారు.

పాఠశాల విద్యార్థులందరూ దామోదరం సంజీవయ్య జీవితం నుంచి స్ఫూర్తి పొంది, సమాజానికి ఉపయోగపడే పనులను చేయాలని సూచించారు.

జిల్లా విజిలెన్స్ మరియు పర్యవేక్షణ కమిటీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ సభ్యులు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య 105వ జన్మదిన వేడుకలను జిల్లా కలెక్టరేట్లో జరుపుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. తన తల్లి నుండి స్ఫూర్తి పొంది సామాజిక పింఛన్లను ప్రారంభించిన మొదటి నాయకుడు దామోదరం సంజీవయ్య అని పేర్కొన్నారు. దాదాపు ఆరు లక్షల ఎకరాలను బడుగు బలహీన వర్గాలకు పంపిణీ చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. రాష్ట్రంలో ఏసీబీ సంస్థ ఏర్పాటు ఆయన వల్లనే సాధ్యమైందని కొనియాడారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరమణ, కుమ్మరి మరియు శాలివాహన డైరెక్టర్ భావన, డివిఎంసి కమిటీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, సాంఘిక సంక్షేమ పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఈ-చలానా లింకులతో జాగ్రత్త: అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐ.పి.ఎస్.

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 14:**

జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారికి జారీ చేసే ఈ-చలానాల చెల్లింపుల విషయంలో వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐ.పి.ఎస్. గారు ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల కొంతమంది సైబర్ నేరగాళ్లు పోలీసుల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు, నకిలీ పేమెంట్ లింకులను సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల అవగాహన కోసం ఈ క్రింది కీలక సూచనలు చేశారు..

ఏపీ పోలీస్ ఎప్పుడూ లింకులు పంపదు: ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఎప్పుడూ కూడా నేరుగా మీ మొబైల్‌కు పేమెంట్ లింకులను లేదా మొబైల్



అప్లికేషన్ ఫైల్స్ (ఏపీ కె ఫైల్స్) పంపదని గుర్తుంచుకోవాలి.

**అధికారిక వెబ్‌సైట్ మాత్రమే వాడండి:** మీ వాహనంపై ఉన్న చలానాలను తనిఖీ చేయడానికి లేదా చెల్లించడానికి కేవలం ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ ను మాత్రమే ఉపయోగించాలి.

**సురక్షితమైన చెల్లింపు మార్గాలు:**

- వాట్సాప్ ఈ-గవర్నెన్స్ సేవ: ఫోన్ నంబర్ 9552300009 ద్వారా.
- మొబైల్ యాప్స్: PhonePe, Google Pay వంటి BBPS సౌకర్యం ఉన్న యాప్స్.
- ప్రభుత్వ కేంద్రాలు: ఏపీ ఆన్‌లైన్ , మీ-సేవ మరియు గ్రామ/వార్డు సచివాలయ కేంద్రాల్లో చెల్లించవచ్చు.
- అధికారిక యాప్: NeItGen mParivahan మొబైల్ అప్లికేషన్.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ఆర్థికంగా నష్టపోవద్దని, ఏదైనా అనుమానాస్పద లింకులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. జిల్లాలోని అందరి పోలీసు అధికారులకు ఈ విషయంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు.

## మహా శివరాత్రి పండుగ సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్లకు, వాలంటీర్లకు టోపీలు విజిల్స్, బ్యాడ్జీలు అందజేసిన మాచర్ల లయన్స్ క్లబ్ సభ్యులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 14;**

లయన్స్ క్లబ్ పల్నాడు, మాచర్ల ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్లకు, వాలంటీర్లకు టోపీలు, విజిల్స్, బ్లాడ్జీ లను శనివారం మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి కి అందజేశారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ పాస్ట్ రీజియన్ ఛైర్మన్ చుండూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..

ప్రతిసంవత్సరంమహాశివరాత్రిపర్వదినాన్నిపురస్కరిం



చుకొని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కెపి చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో ప్రతి సంవత్సరం టోపీలు, విజిల్స్, బ్లాడ్జీలు అందజేస్తున్నట్లు వివరించారు.

లయన్స్ క్లబ్ సభ్యులకు ఆర్టిసిడిఎంవీరాస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కుర్రి సాయి మార్కొండా రెడ్డి, బత్తుల ఏడుకొండలు, ఓరుగంటి చెన్నకేశవరావు, మేడం నాగేశ్వరావు,అల్లంకోటిరెడ్డి,వెంకటేశ్వరరెడ్డి, జబీఉల్లా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్: దొండపాటి విజయ్ కుమార్

**మైలవర ఫిబ్రవరి 14: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

శాసనసభలో ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ 2026 - 27 వార్షిక బడ్జెట్ అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళు ్ళగా భావిస్తూ ప్రవేశపెట్టడం శుభపరిణామమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లైవ్ స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ తెలిపారు. విద్యా, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జెట్ లో భారీ కేటాయింపులు చేయడం ఆ వర్గాలకు ఎంతో మేలు చేస్తుందని తెలియజేశారు. మత్స్యకార సంక్షేమానికి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు బడ్జెట్లో పెద్దపీట వేయడం శుభ పరిణామం అని తెలియజేశారు. ఎన్టీఆర్ భరోసా మరియు దీపం పథకం కింద మునుపెన్నడూ లేని విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టడంచాలాసంతోషదాయకమని,ఆంధ్రప్రదేశ్ హెల్తీ వెల్తీ లక్ష్యంగా బడ్జెట్ ఉందని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రప్రజలఆశలుఆకాంక్షలకనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్ జన రంజకంగా ఉందని అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం దూసుకుపోతుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సూపర్ స్పీడ్ తో అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## అమరావతి బోటింగ్ క్లబ్ 9వ వార్షికోత్సవం

**14-02-2026: జనసముద్రం న్యూస్, విజయవాడ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా,విజయవాడ**




విజయవాడ () : అమరావతి బోటింగ్ క్లబ్ వారి 9 సంవత్సరాల వార్షికోత్సవాన్ని శనివారం భవానీ ఐలాండ్ మెయిన్ బ్రాంచ్‌లో జరుపుకుంది.

సంస్థ సీఈవో డాక్టర్ తరుణ్ కాకాని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించి, ఉద్యోగులకు దిశా నిర్దేశం చేసారు .

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 2017 ఫిబ్రవరి 14న , తాను స్థాపించిన సంస్థ గత 9 ఏళ్లలో కోవిడ్, వరదలు, నిబంధనల మార్పు, మార్కెట్ పోటీ, మారుతున్న పోకడలతో పాటు ఎన్నో అడ్డంకులను అధిగమించిందన్నారు.

డాక్టర్ తరుణ్ ఈ సందర్భంగా సంస్థ యొక్క పోషకులు మరియు పర్యాటకులకు ధన్యవాదాలు తెలిపారు మరియు అన్ని వయసుల అంతర్జాతీయ మరియు దేశీయ పర్యాటకులతో సహా ఇప్పటివరకు 30 లక్షల (3 మిలియన్) మందికి తమ సంస్థ ద్వారా సేవలు అందించడం కంపెనీకి గర్వంగా ఉందని అన్నారు.

పర్యాటకులకు థ్రిల్లింగ్ మరియు సురక్షితమైన అనుభవాన్ని అందించినందుకు సంస్థ 2021, 2022, 2023లో ఉత్తమ వాటర్ స్పోర్ట్స్ ఆపరేటర్‌గా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ నుండి మూడు అవార్డులను గెలుచుకుంది. సంస్థ భారతదేశ పర్యాటకం, పర్యాటక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం నుండి సర్టిఫికేట్ పొందింది.

యాచింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత శిక్షణా కేంద్రంగా, ప్రస్తుతం తమ సంస్థ ఆంధ్రప్రదేశ్ (2 స్థానాలు - భవానీ ద్వీపం మరియు దుర్గా ఘాట్) మరియు ఒడిషా (3 స్థానాలు - బార్కుల్, తంపారా, కటక్) లో, తెలంగాణ రాష్ట్రాల్లో (హుస్సేన్ సాగర్) నందు నిర్వహిస్తోంది మరియు త్వరలో ఆంధ్ర ప్రదేశ్ లో కూడా ఇతర ప్రాంతాలలో విస్తరించాలని యోచిస్తోంది. కేరళ తరహాలో హౌస్ బోట్ కూడా ప్రవేశ పెడతామని ప్రకటించారు. తమ సంస్థ 5 సార్లు ఉత్తమ సాహస జల క్రీడల నిర్వహణ సంస్థ గా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుతవం ఎంపిక చేసిందని చెప్పారు.

డాక్టర్ కాకాని ప్రభుత్వ అధికారులు, పర్యాటక శాఖ, మీడియా మరియు పర్యాటకులకు కృతజ్ఞతలు తెలిపారు మరియు వారు తమ సంస్థ అమరావతి బోటింగ్ క్లబ్ ద్వారా భద్రతా ప్రమాణాలను నిర్వహిస్తారని మరియు కొత్త థ్రిల్లింగ్ మరియు ఆనందకరమైన అనుభవాలను అందిస్తారని హామీ ఇచ్చారు.

# అభివృద్ధి, సంక్షేమాలకు సమతూకం ఈ బడ్జెట్

## రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 14

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ సర్వజన హితంగా ఉందని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు కొనియాడారు.

బడ్జెట్ అంచనా: రూ. 3,32,205 కోట్లతో అన్ని వర్గాలకున్యాయంచేసేలాబడ్జెట్ రూపొందించబడింది గత ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిన రాష్ట్రాన్ని, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ బడ్జెట్ ఎంతో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

**గతవైఫల్యాలసవరణ:** గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిందని, ఆ శిథిలాల మీద స్వర్ణాంధ్ర నిర్మాణానికి పూనుకున్న కూటమి ప్రభుత్వం, అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా నిధులు కేటాయించిందని ప్రసాద్ బాబు పేర్కొన్నారు.

**విద్య మరియు ఆరోగ్యం:** విద్యారంగంలో విప్లవాత్మక



మార్పులు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక సౌకర్యాల కోసం భారీగా నిధులు కేటాయించడం సామాన్యుడికి ఎంతో మేలు చేస్తుందన్నారు.

మహిళా సంక్షేమం: "దీపం" పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ మరియు మహిళలకు ఆర్థిక సాయం అందించే పథకాలపై ప్రసాద్ బాబు హర్షం వ్యక్తం చేశారు.

రాయలసీమ ప్రాజెక్టులు: రాజంపేట పార్లమెంట్ పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వంచూపిస్తున్నచొరవనుఆయనప్రశంసించారు . హంద్రీ-నీవా వంటి ప్రాజెక్టుల పనులు వేగవంతం కావడం వల్ల ఈ ప్రాంత రైతాంగానికి గొప్ప ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

చివరగా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ప్రజల అవసరాలను గుర్తించి అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గార్ల సమష్టి కృషికి ఈ బడ్జెట్ ఒక నిదర్శనం అని ప్రసాద్ బాబు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలు మరియు నాయకులు ఈ బడ్జెట్ వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.


# ఆదరణ స్తుతి కూడిక కు హాజరు కాగలరని ప్రార్థన

గిద్దలూరు ఫిబ్రవరి 14 (జనసముద్రం న్యూస్)

మార్కాపురం జిల్లా,గిద్దలూరు మండలం ముండ్లపాడుప గ్రామానికి చెందిన సంఘసంస్కర్త వినుకొండ టైటస్(60) మృతి చెందారు. ఈయన విద్యాభ్యాసంప్రాథమిక విద్య ముండ్లపాడు హైస్కూల్లో పూర్తి చేశారు.డిగ్రీ. శ్రీ వివేకానంద ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో పూర్తి చేసి కర్ణాటక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అనేక ప్రాంతాలలో సేవలందించి గొప్ప సంఘసంస్కర్తగా పేరు సాధించారు.

ఆస్ట్రేలియా సింగపూర్ మలేషియా వివిధ అంతర్జాతీయ బైబిల్ సమావేశాలలో పాల్గొన్నారు. అనేకమందికి బైబిల్ తరగతులు నిర్వహించి పాస్టర్లను తయారు చేశారు నిరుపేద పిల్లలకు మరియు తల్లిదండ్రులు లేని పిల్లలకు విద్యాబోధన చెప్పించారు.

వితంతువులకువృద్ధులకు వికలాంగులకు తన



వంతు సహాయ సహకారాలు అందించారు.

16-02-2026 ( సోమవారం) ఉదయం 10 గంటలకు ప్రార్థనా సమావేశం జరుగునని ప్రతి



యేసు మృతిపొంది తిరిగి లేచెనని మనము నమ్మిన యెడల
అదే ప్రకారము యేసునందు నిద్రించిన వారిని దేవుడాయనతోకూడా
వెంటబెట్టుకొని వచ్చును. 1 థెస్స 4:14

రెవ. పాస్టర్. వినుకొండ టైటస్ గారి

ప్రార్థనా సమావేశం

జననం: 27-04-1965 మరణం: 06-02-2026

రెవ. పాస్టర్. వినుకొండ టైటస్ గారు
తేది: 06-02-2026 శుక్రవారం ప్రభువునందు నిద్రించిరి.
కావున తేది: 16-02-2026 సోమవారం ఉదయం 10 గం॥లకు
గిద్దలూరు మం॥ ముండ్లపాడు గ్రామంలోని మా చర్చి క్యాంపస్ నందు
ప్రార్థన సమావేశం జరుగును. కావున తెలియజేయడమైనది.

ఇట్లు: కుటుంబ సభ్యులు
సెల్ : 9908232629

ఒక్కరూ ప్రార్థన సమావేశానికి హాజరుకావాలని కుటుంబ సభ్యులు, ఎల్ సి ఎం సంఘస్తులు విజ్ఞప్తి చేశారు.

# కీ॥శే॥ ఆలపాటి.నాగేశ్వరరావు ఆత్మకు శాంతి చేకూరాలి

## లక్కిరెడ్డిపల్లి మానవతా సభ్యులు

ఫిబ్రవరి 14 (జనసముద్రం న్యూస్)

పశ్చిమగోదావరి జిల్లా సెంట్రల్ మానవతా కమిటీ చైర్మన్ కీర్తిశేషులు అలపాటి వారి చిత్ర పటానికి పూలదండ వేసి నివాళి అర్పించిన లక్కీరెడ్డిపల్లి మానవతా శాఖ అధ్యక్షుడు టి. ఉమాపతి రెడ్డి, చైర్మన్ఏ.ఎస్.బాలసుబ్రమణ్యం మరియు మానవతా సభ్యులు.వారుమాట్లాడుతూ అలపాటి నాగేశ్వరరావు మానవతా సేవా స్వచ్ఛంద సంస్థఅభివృద్ధికి ఆయన ఎంతగానోనిస్వార్థంగా కృషి చేశారని కొనియాడారు ఆయన మా మధ్య లేకపోవడం మమ్మల్ని ఎంతగానో బాధించిందని తెలుపుతూ



ఆయన కుటుంబానికి ఆయన బంధువులకు లక్కిరెడ్డిపల్లె మానవతా శాఖ తరపున ప్రగాఢ



సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టి ఉమాపతి రెడ్డి ఏఎస్ బాలసుబ్రమణ్యం ఏఆర్ శివయ్య, పక్కిరయ్య, నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# సీమలో హార్టికల్చర్ అభివృద్ధికి 30 వేల కోట్లు...

## చరిత్రలో కనివిని ఎరుగని కేటాయింపులు... రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా.



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 14:

మూడు లక్షల 32 వేల కోట్ల రూపాయలను వార్షిక బడ్జెట్ గా కేటాయించడం ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా చిర స్థాయిగా నిలిచిపోతుందని రాష్ట్ర మాజీ డైరెక్టర్ మండల టిడిపి సీనియర్ నాయకుడు కొమరా వెంకట నరసయ్య అన్నారు.

**శనివారంఒంటిమిట్టలో విలేకరులతో మాట్లాడుతూ,** రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేసి తద్వారా సీమ జిల్లాల్లో హార్టికల్చర్ పంటలకు ఇతోదిక తోడ్పాటు అందించడం ద్వారా లక్షలాదిమందిరైతులకుప్రయోజనంచేకూరుతుందని ఆయన అన్నారు. టిడిపి మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు 30 వేల కోట్ల నిధులను ఈ బడ్జెట్లో కేటాయించడం చంద్రబాబు నాయుడు దార్శనికతకు ఒక నిదర్శనం అన్నారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఇంత పెద్ద మొత్తాన్ని ఎప్పుడు కేటాయించలేదని, భారత దేశ చరిత్రలో హార్టికల్చర్ కోసం ఇంత పెద్ద ఎత్తున బడ్జెట్లో నిధులు కేటాయించడం చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానికే ఒక సువర్ణ అధ్యాయంగా నిలుస్తుంది అన్నారు. అలాగే హంద్రీనీవా పథకాన్ని పూర్తిచేసి పూర్తి చేసి కుప్పం వరకు నీరందించి సీమ జిల్లాల్లో హార్టికల్చర్ అభివృద్ధికి కృత నిశ్చయంతో ఒక దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించడం ఈ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించడం టిడిపి ప్రభుత్వ విజయంగా ఆయన అభివర్ణించారు. రాబోయే కొద్ది కాలంలో హంద్రీనీవా పథకాన్ని పూర్తి చేసి సీమ జిల్లాల్లో కరువు అనేది కనిపించకుండా చేయాలనే ఒక దృఢ నిశ్చయంతో ఈ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన కొనియాడారు. సీమ జిల్లాలకు తామేదో వరగబెట్టినామంటూ వైసీపీ నాయకులు చేస్తున్న బూటక ప్రచారాన్ని ప్రజలు ఎప్పుడూ నమ్మడంమానేశారనివెంకటనరసయ్యవిమర్శించారు.

# శ్రీశైలం శివభక్తుల కు వైద్య శిభిరం నిర్వహించిన బీజేపీ నాయకులు

ఫిబ్రవరి 14 జనసముద్రం న్యూస్,(దోర్నాల)

మహా శివరాత్రి సందర్బంగా దోర్నాల పట్టణము లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి ఏలూరి రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు, భోజన సదుపాయం ఏర్పాటు చేయగా మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు డి ఎస్ పి నాగరాజు ముఖ్య అతిధులు గా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరి అశోక్ రెడ్డి,మాజీ జిల్లా ఇంచార్జి రవి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు నరాల శ్రీనివాస రెడ్డి, గిద్దలూరు బీజేపీ పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్,మాజీ జిల్లాఉపాధ్యక్షులుభవనాసివెంకటరామాంజనేయులు



,జిల్లా బీజేపీ ఆర్ టి ఐ నరసింహ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పిచ్చయ్య, కంభం మండల బీజేపీ అధ్యక్షులు బాదం కిషోర్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్బంగా జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ భక్తులకు వైద్య శిభిరం నిర్వహించి వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేయడం శుభపరిణామము అని ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని సూచించడం జరిగింది.

# రీనా ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ఘనంగా వీడ్కోలు వేడుకలు



యర్రగొండపాలెం, ఫిబ్రవరి 14 (జనసముద్రం న్యూస్)

మార్కాపురం జిల్లా, ఎర్రగొండపాలెం పట్టణంలో రీనా ఒకేషనల్ జూనియర్ కాలేజీలో సెక్రటరీ, కరస్పాండెంట్ డి.కాశిం పీరా ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కాశిం పీరా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకుంటూ, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

విద్యార్థులు తమ విద్యా సంస్థతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.

ఈ కార్యక్రమంలో సెక్రటరీ, కరస్పాండెంట్ కాశిం పీరా,చరణ్ గంగోత్రి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,

# నేడు శివరాత్రి సందర్భంగా వీరభద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు

## ఆలయ పూజారి బక్కప్ప ఆధ్వర్యంలో



మెదక్ జిల్లా, ప్రతినిధి ,ఎర్ర.పురుషోత్తం

(జనసముద్రం న్యూస్) ఫిబ్రవరి 14 :-

కొల్చారం గ్రామంలో పురాతన వీరభద్ర ఆలయంలో



మహా శివరాత్రి సందర్భంగా స్థానిక వీరభద్ర ఆలయం కొల్చారం గ్రామంలో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించబడునని తెలిపారు. సాయంత్రం పూజల అనంతరం వీరభద్ర ఆలయంలో ఉపదీక్ష అనంతరం పండ్ల పంపిణీ వీరభద్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగును. ఆలయ పూజారి బక్కప్ప ఆధ్వర్యంలో వీరభద్ర ఆలయ కమిటీ తెలియజేశారు.

# జాతర ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ నగేష్

## పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారని అంచనా



మెదక్ జిల్లా , ప్రతినిధి, ఎర్ర, పురుషోత్తం

ఫిబ్రవరి 14 (జనసముద్రం న్యూస్) :-

మహాశివరాత్రి పురస్కరించుకొని ఏడుపాయల్లో జాతర ఏర్పాట్లు అడిషనల్ కలెక్టర్ నాగేష్ పరిశీలించారు.

భక్తులు దూరప్రాంతాల నుండి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా తగు ఏర్పాట్లను పరిశీలించారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. దాదాపుగా 10 లక్షల మంది ఏడుపాయల జాతరకు తరలివస్తారని అంచన వేసి చెప్పారు.

తెలుగు రాష్ట్రాల్లోనే ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వన దుర్గమ్మ దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి మాదిగలకు ఇవ్వాలి ఎమ్మార్పీఎస్ డిమాండ్

## సామాజిక న్యాయం మాటల్లో కాదు, అమల్లో చూపాలి కడిగాళ్ల ప్రవీణ్ కుమార్

శంకర్ పల్లి,(జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 14)



శంకర్ పల్లి మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ పదవిని మాదిగ వర్గానికి చెందిన వారికి కేటాయించాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కడిగాళ్ల ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు శంకర్ పల్లి మండలంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు, జిల్లా పరిషత్ వంటి కీలక స్థానాలు మాదిగ వర్గానికి దక్కలేదని ఆయన తెలిపారు.సామాజిక న్యాయం మాటల్లో కాకుండా అమల్లోనూ ఉండాలని, అధికార పదవుల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించడం పాలకుల బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ భీమ్ భారత్ వెంటనే స్పందించి మాదిగ వర్గానికి ఉపాధ్యక్ష పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

మాదిగ వర్గానికి న్యాయం చేయకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.అధికారంలో భాగస్వామ్యమే నిజమైన సామాజిక సమానత్వానికి మార్గమని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై శంకర్ పల్లి రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ కొనసాగుతోంది.

# భవిత కేంద్రానికి(దివ్యాంగ విద్యార్థులకు) చాక్ పీస్ లు తయారు చేసే మిషను ను అందించిన: వాసవి సేవా సమితి కమిటీ

జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 14,

జగ్గయ్యపేట నియోజకవర్గం

శనివారం మధ్యాహ్నం వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా గౌరవ సలహాదారులు పెనుగొండ రామక్రిష్ణ స్నేహితులు వి త్రినాధ్ ప్రసాద్ మన జగ్గయ్యపేట సీతారామపురం పాఠశాలలో నడుపబడుతున్న భవిత కేంద్రానికి చాక్ పీస్ లు తయారు చేసే మిషను, దానికి సంబంధించిన ముడి సరుకును మరియు దివ్యాంగ విద్యార్థులకు రగ్గులను అందచేయడం జరిగినది. కాగా ఈ కార్యక్రమంలో పెనుగొండ రామకృష్ణ , పేరూరు నరసింహారావు , గెల్లా పూర్ణచంద్రరావు , జి . ధనుంజయ, పలువురు పుర ప్రముఖులు, భవిత సెంటర్ టీచర్లు డి ఉదయలక్ష్మి, డి జానకి సీజీవీ నాగమణి




తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 14 అమరావతి :**
నీట్, ఐఐటీల్లో సీట్లు సాధించేలా ఎస్టీ విద్యార్థులకు శిక్షణ సీఎం చంద్రబాబు
అమరావతిలో నిర్వహించిన సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు
అనంతరం సీఎం ప్రసంగించారు.
ఆదివాసీల సంక్షేమం, విద్యా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఎస్టీ విద్యార్థులు ఉన్నత విద్యలో ముందంజలో నిలవాలనే లక్ష్యంతో నీట్, ఐఐటీ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో సీట్లు సాధించేలా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, నాణ్యమైన బోధన అందించనున్నట్లు పేర్కొన్నారు.
ఎస్టీల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 9,000 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు.
గిరిజనుల విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు.
ఆదివాసీ సమాజానికి మార్గదర్శకుడైన శ్రీ సేవాలాల్ మహారాజ్, స్ఫూర్తితో సమగ్ర అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.




గిరిజనులభాష,సంస్కృతి,సంప్రదాయాలను పరిరక్షిస్తూ వారిని ప్రధాన ప్రవాహంలోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు.

# ఆక్రమణకు గురవుతున్న తిమ్మాపురం చెరువును కాపాడండి.

- చిప్పగిరి తిమ్మాపురం చెరువు ఆక్రమణలపై ఆగ్రహం.
- రాజకీయ అండతో అక్రమాల పాల్పడుతున్నారని ఆరోపణలు.
- ఎల్పి నం. 776, విస్తీర్ణం 75.0390 ఎకరాలు మొత్తం చెరువేనని గ్రామస్తుల వాదన.
- వెంటనే చర్యలు తీసుకోవాలి గ్రామస్తులు ఆవేదన..
- రోడ్డు అద్వాన దుస్థితి పై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాంఅని గ్రామస్తులుఅన్నారు.
- స్పందించకపోతే రోడ్డుపై ఉద్యమానికి సై అంటున్న గ్రామస్తులు హెచ్చరిక..
- చిప్పగిరి మండలం తిమ్మాపురం గ్రామంలో చెరువు ఆక్రమణల కలకలం..







**(కర్నూలు జిల్లా) ఆలూరు ఫిబ్రవరి 14 జనసముద్రం న్యూస్,,:-**
చిప్పగిరి మండలం పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో పాత సర్వే నెంబర్ "ూ'గా నమోదై ఉన్న భూమి, రీ సర్వే అనంతరం ఎల్‌పి నెంబర్ 776గా నమోదైందని గ్రామస్తులు తెలిపారు. ఈ ఎల్‌పి నెంబర్‌కు సంబంధించిన మొత్తం విస్తీర్ణం 75.0390 ఎకరాలు కాగా, ఇది పూర్తి స్థాయిలో చెరువు భూమి అని వారు పేర్కొన్నారు. అయితే కొందరు రాజకీయ నాయకులు, కూటమి ప్రభుత్వ అండతో దౌర్జన్యం చేసి చెరువు నుంచి మట్టి తోలుకోవడానికి రాస్తా లేకున్న కూడా వేరే వారి పొలంలో అడ్డంగా దారి పెట్టి ఆ పొలం వ్యక్తి వారిని నా పొలంలో దారి లేదు అని చెప్పగా ఆయనపై దౌర్జన్యం చేసి ఆ పొలంలో దారి చేసి, చెరువు నుంచి అక్రమంగా మట్టిని తోడేస్తూ, పొలాలుగా అమ్మకాలు జరుపుతున్నారనే తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామస్తుల వాదన ప్రకారం, ఈ చెరువు గ్రామానికి ప్రధాన నీటి వనరు. వర్షాకాలంలో నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం ఉన్న ఈ చెరువు నాశనం అయితే భూగర్భ జలాలు తగ్గిపోవడంతో పాటు రైతులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మట్టితోతలు, భూసమతలీకరణ పనులు బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ, సంబంధిత రెవెన్యూ మరియు ఇరిగేషను డిపార్ట్ వారు మరియు గ్రామ పంచాయతీ అధికారులు చర్యలుతీసుకోవడంలేదనిగ్రామస్తులుఆరోపిస్తున్నారు.
ఇదిలా ఉండగా, తిమ్మాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా అధ్వాన్న స్థితికి చేరుకుందని ప్రజలు చెబుతున్నారు.
గుంతలతో నిండిన రోడ్డుపై ప్రయాణం ప్రమాదకరంగా మారిందని, వర్షాకాలంలో మరింత కష్టాలు ఎదురవుతున్నాయని వారు తెలిపారు.
చెరువు భూమిని రక్షించడంలోనూ, రోడ్డు మరమ్మతుల్లోనూ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.
చెరువు కాపాడాలి,గ్రామ రహదారిబాగుచేయాలి అంటూ గ్రామ పెద్దలు, యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెరువు భూమిపై జరుగుతున్న అక్రమాలను నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.
లేనిపక్షంలో గ్రామస్తులంతా కలిసి రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల అవసరాలు పక్కనబెట్టి కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం సహజ వనరులను నాశనం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకుని చెరువును, రహదారిని, కాపాడాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# రైతులను మోసం చేసిన సీసీఐ అధికారి లిల్లీ రాయపాటి పై ఖరిన చర్యలు తీసుకోవాలి

## ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బిలేకల్ వెంకటేష్.

**(కర్నూలు జిల్లా) ఆలూరు ఫిబ్రవరి 14 జనసముద్రం న్యూస్,:-**
ఆలూరు కర్నూలు జిల్లా ఆదోనిలో పత్తి కొనుగోలు కుంభకోణం పై ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లే కల్లు వెంకటేష్ ఆలూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మీడియాతో మాట్లాడుతూ సీసీఐ అధికారి లిల్లీ రాయిపాటి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం రైతులు నష్టపోకూడదు అనే ఉద్దేశంతో , సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేస్తుందని, అయితే పత్తి మిల్లుల దళారులతో కుమ్మక్కై, పత్తి నాసి రకంగా ఉందనో, బాదు తీయాలనో , వివిధ కారణాలు చెబుతూ రైతులను మోసం చేసి కొనుగోలు చేసారని , పత్తి మిల్లులో దింపకుండానే మాయాజాలం చేసి, దాదాపు 10 కోట్ల పైగా స్వాహా చేశారని మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లే కల్లు వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మోసపోయినరైతులు నా దృష్టికి తీసుకురాగా , సీసీ అధికారికి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయడం లేదని, టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి శివ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి ఆమె ద్వారా కూడా ఫోన్ చేయించానని ఆయినా కూడా ఆయన స్పందించకపోవడంపై పలు అనుమానాలు వస్తున్నాయని తెలిపారు. తప్పు చేయని వారు ఫోను లిఫ్ట్ చేయకపోవడం ఏ విధంగా అర్థం చేసుకోవాలో తెలియదన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందించి వీరిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఐటి కోఆర్డినేటర్ రంజిత్ కుమార్, ఆలూరు సింగల్ విండో చైర్మన్ ఈరన్న, కొమ్ము రాజు, కృష్ణ యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలి

## జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్

**మెదక్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, ఎర్ర, పురుషోత్తం (జన సముద్రం న్యూస్) :-**
ఏడుపాయలు నిర్వహిస్తున్న జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన పోలీస్ బందోబస్తును జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ పరిశీలించారు.
భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా ట్రాఫిక్ నియంత్రణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, క్యూలైన్ల నిర్వహణనుసమర్థవంతంగాచేపట్టాలనిసూచించారు.
జాతర ప్రాంగణం, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, దర్శన మార్గాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని, కంట్రోల్‌రూమ్‌సిబ్బందిఅప్రమత్తంగావ్యవహరించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు.
అదేవిధంగా విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, సహనంమరియు బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు.





భద్రతలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు.
పరిశీలనఅనంతరం అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఏడుపాయల అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

# దామోదరం సంజీవయ్య 105 వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన: ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు.





**ఫిబ్రవరి 14 జనసముద్రం న్యూస్,(మార్కాపురం)**
రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో కృషి చేసి ప్రత్యేక గుర్తింపు పొందిన మహనీయుడు దామోదరం సంజీవయ్య అని జిల్లా ఎస్పీ కొనియాడారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలందించిన దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి జిల్లా ఎస్పీ మరియు పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.
జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14వ తేదీన కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని పెద్దపాడులో జన్మించారని, చిన్ననాటి నుంచే ప్రతిభ కనబరిచిన ఆయన చదువులోనే కాకుండా సాహిత్య, సాంస్కృతిక రంగాల్లోనూ విశేషంగా రాణించారన్నారు. రాష్ట్ర మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించారని కొనియాడారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని పొందిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.
వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టడం, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం లక్ష్యంగా ఏసీబీ వ్యవస్థను దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీ లో స్థాపించారన్నారు. వ్యవసాయాధారిత రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని గాజులదిన్నె, వరదరాజులు, పులిచింతల, వంశధార వంటి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి పట్ల ఆయన చూపిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని, ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్పీ, ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట పట్టణం ఎన్టీఆర్ సర్కిల్ పరిధిలో విస్తృత వాహన తనిఖీలు రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు


**జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 14, జగ్గయ్యపేట నియోజకవర్గం**
జగ్గయ్యపేట మండల పరిధిలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకునిరంతరవాహనతనిఖీలు చేపడుతున్నామని ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.
ముఖ్యంగా యువకులు మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయం కలుగుతున్నందున జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.
వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెట్, వాహన పత్రాలు వెంట తీసుకెళ్లాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి. రాజశేఖర్ బాబు, ఐపీఎస్ . ట్రాఫిక్ డీసీపీ శ్రీమతి షేక్ షరీనా బేగం, ఐపీఎస్ ఆదేశాల మేరకు,జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఈ వాహన తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.
రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వాహనదారులకు అవగాహనకల్పించేందుకు ఈ చర్యలు చేపడుతున్నామని పోలీసులు పేర్కొన్నారు.
రోడ్లపై ప్రమాదకరంగా బైక్‌లతో విన్యాసాలు చేయడం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వంటి ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, యువతలో నియమ నిబంధనలు పాటించే అలవాటు పెంపొందించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



క్రింది ఉల్లంఘనలు గుర్తించిన వెంటనే సంబంధిత వాహనాలపై ఈ-చలాన్లు జారీ చేస్తున్నట్లు తెలిపారు
- ట్రిపుల్ రైడింగ్
- హెల్మెట్ లేకుండా ప్రయాణం
- అతివేగంగా డ్రైవింగ్
- రోడ్డు మధ్యలో విన్యాసాలు చేయడం

రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణగా వాహనాలు నడపాలని ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరావు సూచించారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ముస్తాబవుతున్న మృత్యుంజయ స్వామి వారి ఆలయం





**మధిర ఫిబ్రవరి14 జనసముద్రం న్యూస్,**
తెలంగాణ- ఆంధ్ర సరిహద్దుల్లో ఆధ్యాత్మిక పరిమళాలను వెదజల్లుతున్న పుణ్యక్షేత్రం శ్రీ మృత్యుంజయ స్వామి వారి ఆలయం. పురాణాల ప్రకారం మార్కండేయుని యముడి నుండి రక్షించిన శివుడు ఇక్కడ మృత్యుంజయ రూపంలో కొలువై ఉన్నాడని భక్తులు నమ్ముతారు అందుకే అనారోగ్య సమస్యలతో బాధపడేవారు గ్రహ దోష నివారణకు ఇక్కడ మృత్యుంజయ హోమం నిర్వహిస్తే ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అకాల మృత్యు ఘోష తొలగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన శివరాత్రి బ్రహ్మోత్సవాలుఅంగరంగవైభవంగా ప్రారంభమవుతాయి అంకురార్పణ, ధ్వజారోహణ మరియు స్వామివారిని పెళ్లికొడుకుచేసేవేడుకలుశాస్త్రోక్తంగానిర్వహించబడతాయి. అందువలన ఈరోజు ఈ క్షేత్రం భక్తులతో కిటికీటలాడుతుంది. దక్షిణ కాశీగా పిలవబడే మధిర కు ఒక విశిష్టత ఉంది అక్కడ ఆ కాశీలోని వారణాసి నగరంలో ఒకవైపు గంగానది ప్రవహిస్తుండగా ఒకవైపు విశ్వేశ్వరుడు మరోవైపు స్మశాన వాటిక(మణికర్ణిక ఘాట్) ఉంటుంది సరిగ్గా అదే విధంగా మధిరలో కూడా ఒకవైపు వైరా నది మరో వైపు మృత్యుంజయ స్వామి వారి ఆలయం దానికి అభిముఖంగా స్మశాన వాటిక ఉంటుంది ఇలా ఉండడం దేశంలో చాలా అరుదు. అందువలన మధిరను దక్షిణ కాశీగా పిలుస్తారు. ఈ పర్వదినాన లింగోద్భవ పూజలు అభిషేకాలు అంగరంగ వైభవంగా మొదలవుతాయి ఈ పూజలకు అర్ధరాత్రి నుంచే వేలాది మంది భక్తులు హాజరవుతారు. శివరాత్రి అంటే పూజలే కాదు ఒక పెద్ద జాతర పిల్లలకు, పెద్దలకు వినోదాన్ని పంచే ఒక పెద్ద కార్నివాల్ ఫెస్ట్ చుట్టూ పెద్ద పెద్ద రంగుల రాట్నాలు జాయింట్ వీల్స్ కొలంబస్ బ్రేక్ డాన్స్ వంటివి ఈ జాతర్ల ప్రధాన ఆకర్షణలు రాత్రి సమయాల్లో స్థానిక కళాకారులతో భజనలు కీర్తనలు మరియు ప్రతిరోజు ఒక పౌరాణిక నాటక ప్రదర్శన ఏర్పాటు చేస్తారు ఈ జాతరలో మరొక ప్రత్యేకమైనది చిరు వ్యాపారం గాజులు, గృహ ఉపకరణలు, బొమ్మలు, చేతి వృత్తుల వారు తయారు చేసిన బొమ్మలుతో వందలాది స్టాల్స్ ఇక్కడ ఏర్పాటు చేస్తారు.ఈ జాతర జరిగే ఐదు రోజులు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు మధిరకు వివిధ మార్గాల ద్వారా చేరుకుంటారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఆలయ కమిటీ వారు చలువ పందిళ్లు, మంచినీరు ఏర్పాటు చేస్తారు. అంతేకాక పోలీసు వారు నిరంతర గస్తీ కాస్తూ భక్తులకు అండదండగా నిలుస్తూ జాతర అయిపోయేంతవరకు కూడా కంటిమీద కునుకు లేకుండా అన్ని డిపార్ట్మెంట్స్ వారు మృత్యుంజయుడి సన్నిధిలో తమ విధులను నిర్వహిస్తారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram